కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 14, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు





# బ్లాక్ మార్కెట్‌కు యూరియా...

**అక్రమ దందాకు తెరలేపిన వ్యవసాయ శాఖ అధికారులు.. పర్యవేక్షణ చేయని ఉన్నత అధికారులు.. రైతులకు తప్పని కష్టాలు.. అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని రైతుల డిమాండ్..**

మానకొండూర్, ప్రభాతవార్త : రోజుల తరబడి రాత్రి పగలు తేడా లేకుండా యూరియా బస్తాలను తెచ్చుకునేందుకు రైతులు అష్ట కష్టాలు పడుతున్నారు. నిత్యం యూరియా కోసం రైతులు ఎరువుల దుకాణం ఎదుట క్యూలైన్లలో పడి గాపులు కాసుకుంటూ సొమ్మసిల్లిపోతు కొట్టుకుంటు లాంటివి సంఘటనలు జరుగుతున్నప్పటికీ యూరియాను పకడ్బందీగా పంపిణీ చేస్తున్నామని అధికారులు బహిరంగంగా ప్రకటిస్తున్నప్పటికీ ఆచరణ సాధ్యం కావడం లేదు. ఈ ఉదాహరణ మానకొండూరు మండల కేంద్రంలో కరీంనగర్ వరంగల్ ప్రధాన రహదారికి ప్రక్కనే ఉన్న మన గ్రోమోర్ ఎరువుల దుకాణం నుండి అక్రమంగా 50 యూరియా బస్తాలను ఇతర జిల్లాకు బ్లాక్ మార్కెట్ తరలిస్తున్న వాహనాన్ని శుక్రవారం రాత్రి స్థానికులు పట్టుకుని పోలీసులకు, వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించి వాహనాన్ని అప్పగించారు. వివరాలు 2లో

2లో





2లో

సీఐ శ్రీలతపై శాఖపరమైన


# చర్యలు తీసుకోవాలి

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల కోసం ఏబీవీపీ చేపట్టిన ధర్నాలో యువతిపై దాడి చేసిన సిఐ శ్రీలత పై చర్యలు తీసుకోవాలని భారతీయ నవజీవన్ పార్టీ జాతీయ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

**భారతీయ నవజీవన్ పార్టీ జాతీయ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ డిమాండ్**

# సులభ దర్శనం...

## మెరుగైన వసతులు



వేములవాడ, ప్రభాతవార్త : రాజన్న భకక్తులకు సులభంగా స్వామివారి దర్శనం, మెరుగైన వసతులు కల్పించే పనులకు శ్రీకారం చుట్టింది ప్రజా ప్రభుత్వం. వేములవాడ టెంపుల్ డెలప్‌మెంట్ అథారిటీ (విటిడిఏ) ఆధ్వర్యంలో ప్రధాన ఆలయ విస్తరణ, అన్నదాన సత్రం, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి పక్కా ప్రణాళికలు సిద్ధం చేసింది. వేములవాడ మూలవాగు నుంచి ప్రధాన ఆలయయం వరకు బ్రిడ్జీ, రహదారి నిర్మాణం పనులు మొదలయ్యాయి. ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా అన్ని నిర్మాణాలను ఆగమ శాస్త్రానుసారంగా పనులు చేపడుతూ భక్తులకు అన్ని వసతులు కల్పించేందుకు సర్వం సిద్ధమవుతుంది. వేములవాడ అభివృద్ధి ప్రణాళిక ఏక పక్షంగా కాకుండా, విస్తృత చర్చల అనంతరం ఖరారైంది. శృంగేరి పీఠాధిపతి ఆశీర్వాదం, పండితులు, ప్రముఖులు, పట్టణ పెద్దల సూచనలు, స్థానిక ప్రజల అభిప్రాయాలు, మీడియా వర్గాల సూచనలతో తుది రూపు దాల్చింది. ఆలయ నిర్మాణ డిజైన్లు ఇటీవల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు.

2లో



- ఆధ్యాత్మికత ఉట్టిపడేలా రాజన్న ఆలయాభివృద్ధికి అడుగులు
- విటిడిఏ ఆధ్వర్యంలో ప్రధాన ఆలయ విస్తరణ పనులకు శ్రీకారం
- మొదటి దశలో రూ III కోట్లతో ప్రధాన ఆలయ విస్తరణ పనులు
- రూ.35.25కోట్లతో అన్నదాన సత్ర భవనం నిర్మాణ పనులు ప్రారంభం
- రూ.47.86కోట్లతో 80 ఫీట్ల ఆలయ రోడ్డు విస్తరణ పనులు
- 2027 నాటికి రూ.700కోట్లతో అన్ని దశల్లో పనుల పూర్తే లక్ష్యం



## సులభ దర్శనం...

# మెరుగైన వసతులు

**ఆధ్యాత్మికత ఉట్టిపడేలా రాజన్న ఆలయాభివృద్ధికి అడుగులు**

**విటిడిఎ ఆధ్వర్యంలో ప్రధాన ఆలయ విస్తరణ పనులకు శ్రీకారం**

**మొదటి దశలో 111 కోట్లతో ప్రధాన ఆలయ విస్తరణ పనులు**

**రూ.35.25కోట్లతో అన్నదాన సత్ర భవనం నిర్మాణ పనులు ప్రారంభం**

**రూ.47.86కోట్లతో 80 ఫీట్ల ఆలయ రోడ్డు విస్తరణ పనులు**



**2027 నాటికి రూ.700కోట్లతో అన్ని దశల్లో పనుల పూర్తే లక్ష్యం**

**వేములవాడ, ప్రభాతవార్త :** రాజన్న భక్తులకు సులభంగా స్వామివారి దర్శనం, మెరుగైన వసతులు కల్పించే పనులకు శ్రీకారం చుట్టింది ప్రజా ప్రభుత్వం. వేములవాడ టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ (విటిడిఎ) ఆధ్వర్యంలో ప్రధాన ఆలయ విస్తరణ, అన్నదాన సత్రం, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి పక్కా ప్రణాళికలు సిద్ధం చేసింది. వేములవాడ మూలవాగు నుంచి ప్రధాన ఆలయయం వరకు బ్రిడ్జీ, రహదారి నిర్మాణం పనులు మొదలయ్యాయి. ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా అన్ని నిర్మాణాలను ఆగమ శాస్త్రానుసారంగా పనులు చేపడుతూ భక్తులకు అన్ని వసతులు కల్పించేందుకు సర్వం సిద్ధమవుతుంది. వేములవాడ అభివృద్ధి ప్రణాళిక ఏక పక్షంగా కాకుండా, విస్తృత చర్చల అనంతరం ఖరారైంది. శృంగేరి పీఠాధిపతి ఆశీర్వాదం, పండితులు, ప్రముఖులు, పట్టణ పెద్దల సూచనలు, స్థానిక ప్రజల అభిప్రాయాలు, మీడియా వర్గాల సూచనలతో తుది రూపు దాల్చింది. ఆలయయ నిర్మాణ డిజైన్లు ఇటీవల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు.

**మార్గం.. సుగమం...**

వేములవాడలో ఎన్నో దశాబ్దాల కల నెరవేరనున్నది. మూలవాగు నుంచి శ్రీ రాజరాజేశ్వర ఆలయం వరకు ఇప్పుడు ఉన్న 40 ఫీట్ల రోడ్డు స్థానంలో 80 ఫీట్ల రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.47కోట్ల 86లక్షలు మంజూరు చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విటిడిఎ వైస్ చైర్మన్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేక చొరవతో రోడ్డు విస్తరణలో ఇండ్లు, స్థలాలు కొల్పోతున్న నిర్వాసితులకు నష్టపరిహారం చెక్కులు అందజేసిన తర్వాత కూల్చివేత పనులకు శ్రీకారం చుట్టారు. ఇటీవల పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. అలాగే మూలవాగు వద్ద స్థలాలు సేకరించి ఆ పనులు వేగంగా చేపట్టేలా కలెక్టర్ దగ్గర ఉండి పర్యవేక్షించారు. రూ.6కోట్ల 56లక్షలతో ప్రస్తుతం బ్రిడ్జీ పనులు మొదలయ్యాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులతోపాటు పట్టణ వాసుల ట్రాఫిక్ కష్టాలు దూరం కానున్నాయి.

**ఆకర్షణీయంగా మహా మండపం, గోపురాలు...**

మొదటి దశలోనే 111 కోట్ల రూపాయల వ్యయంతో మహా మండపం, నిత్య కల్యాణ మండపం, ధర్మగుండం పునరుద్ధరణ, కొత్త రాజగోపురాలు ఆకర్షణీయంగా నిర్మించేందుకు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. యాత్రికుల సౌకర్యార్థం విశాల ప్రాకారాలు, ప్రత్యేక క్యూలైన్లు కూడా సిద్ధమవుతున్నాయి. రాబోయే దశల్లో గుడి చెరువు ఘాట్ అభివృద్ధి, బండ్ సుందరీకరణ, మల్టీ లెవల్ పార్కింగ్, వాహనాల కోసం విస్తృత స్థలాలు కూడా అభివృద్ధి కానున్నాయి. అలాగే షాపింగ్ కాంప్లెక్స్ లు, హెల్ప్ డెస్క్, సాంస్కృతిక వేదికలు ఏర్పాటు కానున్నాయి. ఆలయం వద్ద రూ.25 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని చేపట్టనునారు. ఎంతో మందికి ఉపాధి కల్పించేందుకు వీలుగా వీలు కానున్నది.





**ఒకేసారి వెయ్యి మందికి భోజనం చేసేలా...**

రూ.35.25కోట్లతో అన్నదాన సత్ర భవనం నిర్మాణం జరుగుతోంది. ఒకేసారి వెయ్యి మంది భోజనం చేసే డైనింగ్ హాల్, 600 మందికి వెయింటింగ్ హాల్, లడ్డూ తయారీ కేంద్రం, ఆధునిక వంట శాలలు అందించగల సామర్థ్యం కలుగనుంది.

**కొత్త నిర్మాణాలకు...**

వేములవాడ ఆలయ అభివృద్ధి పనుల్లో భాగంగా పాత కట్టడాల కూల్చివేత, కొత్త నిర్మాణాలకు స్థలం సిద్ధం చేసే పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే భారీ యంత్రాలతో పాత గోడలు, నిర్మాణాలను తొలగించి శుభ్రపరిచే ప్రక్రియ కొనసాగుతున్నది. ఈ ప్రాజెక్ట్ కింద 150 కోట్ల వ్యయంతో రహదారుల విస్తరణ, 3.40కోట్లతో భూసేకరణ, కాంపౌండ్ వాల్ నిర్మాణాలు, షాపింగ్ కాంప్లెక్స్ లు, మరిన్ని సౌకర్యాలు కల్పించనున్నారు.

**భీమేశ్వర ఆలయంలో పనులు...**

శ్రీ బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులు రూ.10కోట్ల నిధులతో శరవేగంగా కొనసాగుతున్నాయి. రూ.12కోట్ల నిధులతో గుడి చెరువులో చేపట్టిన పనులు తుది దశకు చేరుకున్నాయి. రాజన్న ప్రధాన ఆలయంలో స్వామివారికి నిత్య పూజలు యథావిధిగా కొనసాగుతాయి. శ్రీ భీమేశ్వర ఆలయంలో రూ.3కోట్ల 44లక్షలతో కల్యాణ మండపం, హోమ, వ్రత మండపం, షెడ్ నిర్మాణం, క్యూలైన్లు, సిసి ఫ్లోరింగ్ పనులు కొనసాగుతున్నాయి.

**కోడెల సంరక్షణపై ప్రత్యేక దృష్టి**

వేములవాడ రాజన్నకు ఎంతో ప్రీతిపాత్రమైన కోడె మొక్కు, కోడెల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. గోశాలలో సిసి ఫ్లోరింగ్, షెడ్లు నిర్మించారు. ఇతర పారిశుధ్య పనులు నిత్యం చేస్తున్నారు. ఇప్పటి దాకా చిన్న సన్నకారు రైతులకు మొత్తం 2వేల కోడెలను పంపిణీ చేశారు. కోడెల ఆరోగ్య సంరణకు పశు వైద్య సిబ్బందిని నియమించారు. కోడెలకు నిత్యం పచ్చిగడ్డి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. గోశాలలోని జీవాలకు పచ్చ గడ్డి సమస్య పరిష్కారానికి 40 ఎకరాల ప్రభుత్వ భూమిలో పచ్చ గడ్డి పెంచేందుకు చర్యలు ప్రారంభించారు. దీంతో జీవాలకు నిత్యం పచ్చగడ్డి అందుబాటులో ఉంటుంది.

**ఆలయ అభివృద్ధి పనులపై ప్రత్యేక పర్యవేక్షణ**

వేములవాడ ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, విటిడిఎ వైస్ చైర్మన్ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తరుచూ సమీక్షిస్తూ పనుల పురోగతిని పర్యవేక్షిస్తున్నారు. కలెక్టర్ రహదారులు, డ్రైనేజీ, భూసేకరణ, భద్రతా చర్యలపై ప్రత్యేకంగా దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. వేములవాడ, శ్రీ రాజరాజేశ్వర ఆలయం అంతర్జాతీయ స్థాయి ఆధ్యాత్మిక గమ్యస్థానంగా అవతరించనుంది.

**టెంపుల్ సిటీగా వేములవాడను మార్చడమే లక్ష్యం**

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



టెంపుల్ సిటీగా వేములవాడను మార్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ప్రజా ప్రభుత్వం పక్కా ప్రణాళికతో అభివృద్ధి చేసేందుకు భారీగా నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. శృంగేరి పీఠాధిపతులు, వాస్తు పండితు లు, ప్రముఖుల సలహాలు, సూచనల మేరకు రాజన్న ఆలయాన్ని విస్తరిస్తు న్నామని, భక్తులకు సులభంగా, వేగంగా దర్శనాన్ని కల్పిస్తామని అన్నారు.

**ప్రణాళిక ప్రకారం పనులు**

**సందీప్ కుమార్ ఝా, విటిడిఎ వైస్ చైర్మన్, జిల్లా కలెక్టర్**



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు విటిడిఎ ఆధ్వర్యంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయ విస్తరణ పనులు ముమ్మరంగా సాగుత ున్నాయి. ప్రభుత్వ లక్ష్యం ప్రకారం గడువులోగా పనులు పూర్తి చేసేందుకు పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నాం. ఆలయ విస్తరణ, రోడ్డు, బ్రిడ్జీ నిర్మాణానికి సహకరిస్తున్న ప్రజలకు ధన్యవాదాలు.

## బ్లాక్ మార్కెట్ కు యూరియా ...

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మానకొండూరు మండల కేంద్రంలోని మన గ్రోమోర్ ఎరువుల దుకాణంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఆధ్వర్యం లో యూరియా బస్తాల కోసం వివిధ గ్రామాలకు చెందిన రైతులకు ఆధార్ కార్డు ఉన్నవారికి ఒక్కరికి ఒక్క యూరియా బస్తాల అందించే విధంగా అధికారులు టోకెన్ జారీ చేశారు. అధికారులు జారీ చేసిన టోకెన్ ప్రకారమే మన గ్రోమోర్ ఎరువుల దుకాణంలో కొంతమంది రైతులకు మాత్రమే యూర బస్తాలను జారీ చేసి, మిగతావి మరుసటి రోజు ఇస్తామని వచ్చిన రైతులకు నచ్చజెప్పి వెళ్లగొట్టారు. దీంతో గంటల తరబడి క్యూ లైన్ లో నిలబడిన బస్తాలు అందకపోవడంతో అసహనంతో వెను తిరిగి వెళ్లారు. దీంతో ప్రణాళిక ప్రకారం శుక్రవారం రాత్రి సుమారు 9 గంటల సమయంలో మన గ్రోమోర్ ఎరువుల దుకాణం నుండి మినీ గూడ్స్ వాహనంలో 50 యూరియా ఎరువుల బస్తాలను లోడ్ చేసి హన్మకొండ జిల్లా పరకాలకు అక్రమంగా తరలిస్తుండగా స్థానికుల గమనించి తక్షణమే స్థానిక పోలీసులకు, మండల వ్యవసాయ అధికారి కి సమాచారం అందించారు. దీంతో ఏవో శ్రీనివాస్ రెడ్డి మానకొండూర్ లోని మన గ్రోమోర్ ఎరువుల స్టోర్ వద్దకు చేరుకొని అక్రమంగా బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్న యూరియా బస్తాల వాహనాన్ని సీజ్ చేసి మానకొండూర్ పోలీసు స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ..మన గ్రోమోర్ నుండి 50 యూరియా బస్తాలు అక్రమంగా తరలిస్తున్నట్లు తమ దృష్టికి రావడంతో వాహనం సీజ్ చేసామని తెలిపారు.సీజ్ చేసిన వాహనం పోలీసు స్టేషన్ కు తరలించామన్నారు. శనివారం మన గ్రోమోర్ ఎరువుల దుకాణం పై వ్యవసాయ శాఖ అధికారి తనిఖీ చేపట్టి స్టాక్ రిజిస్టర్, ఈ మిషన్, సుమారుగా 1952 బస్తాల వివిధ రకాల ఎరువులను, సీజ్ చేశామని తెలిపారు. తనిఖీ చేపట్టగా తదుపరి చర్యలకు జిల్లా కలెక్టర్ కు నివేదిక అందజేయనున్నట్లు ఏఓ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. **మండలంలో ప్రైవేట్ ఎరువుల దుకాణాల్లో దోపిడి...** మండలంలో యూరియా కోసం రైతులు అష్ట కష్టాలు పడుతున్న ప్పటికీ మండలంలో పలు గ్రామాలలోని ప్రైవేట్ ఎరువుల దుకాణాలలో యూరియా బస్తాను బ్లాక్ లో రైతులకు అధిక ధరలకు విక్రయిస్తూ దోపిడీకి గురి చేస్తున్న ఎరువుల దుకాణాలపై పర్యవేక్షణ చేయవలసిన అధికారులు కరవయ్యా రని రైతులు ఆరోపిస్తున్నారు. మండలంలో ఎరువుల నిర్వాహకులు వ్యవసాయ శాఖ అధికారుల అండదండతోనే ఇష్టారాజ్యంగా ఎరువులను విక్రయిస్తూ ఎరువుల దుకాణ నిర్వాహకులు దోపిడి చేస్తున్నారని ఆరోపిం చారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక యూరియా బస్తా రూ. 270 విక్రయించాలని అధికారుల ఆదేశించినప్పటికీ ప్రైవేట్ ఎరువుల దుకాణాలలో రూ. 310 నుండి 320 రూపాయల వరకు ఒక్క యూరియా బస్తాను విక్రయి స్తున్నారని పలు గ్రామాల రైతులు మండల శాఖ అధికారులకు తెలిపినప్పటికీ తూతూ మంత్రంగా వచ్చి వెళ్తున్నారే తప్ప నిర్వాహకులపై ఏలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. యూరియాను బ్లాక్ మార్కెట్లోకి విక్రయించే నిర్వాహకులపై, వారికి సహకరిస్తూన్న వారిపై జిల్లా ఉన్నత అధికారులు విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని మండల రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## సీఐ శ్రీలతపై శాఖపరమైన

# చర్యలు తీసుకోవాలి

### భారతీయ నవజీవన్ పార్టీ జాతీయ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ డిమాండ్



**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:** ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల కోసం ఏబీవీపీ చేపట్టిన ధర్నాలో యువతిపై దాడి చేసిన సిఐ శ్రీలత పై చర్యలు తీసుకోవాలని భారతీయ నవజీవన్ పార్టీ జాతీయ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బండి శ్రీనివాస్ మాట్లాడుతూ సిఐ శ్రీలత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ఇటువంటి అమానుష ఘటనకు పాల్పడటం హేయమై న చర్య అని అన్నారు. గతంలో కరీంనగర్ రూరల్ తాసిల్దార్ కార్యాలయం లో రికార్డు అసిస్టెంట్గా పనిచేస్తున్న కదారి శ్రవణ్ కుమార్ ఆత్మహత్య కేసులో నిందితురాలిగా ఉన్న ఇన్స్పెక్టర్ శ్రీలతపై ఇప్పటివరకు శాఖా పరమైన చర్యలు తీసుకోకపోవడమే కాక అరెస్టు చేయకపోవడం పోలీస్ శాఖపై విమర్శలకు దారితీస్తుందన్నారు. చొప్పదండి పోలీస్ స్టేషన్లో సీఐ శ్రీలత మీద క్రైమ్ నెంబర్ 143/2025 సెక్షన్ 108 బిఎన్ఎస్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసిన పోలీసులు 63 రోజులు గడిచిన చర్యలు తీసుకోకపోగా కనీసం విధుల నుండి తప్పించ కపోవ డం పోలీసు శాఖపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని పోగొట్టిందన్నారు.ధర్నా కార్యక్రమాలలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థుల మీద చేయి చేసుకోవడమే కాకుండా అమానుషంగా ప్రవర్తిస్తూ ఒక మహిళా అని చూడకుండా ఒక విద్యార్థి నిని మోకాలితో తన్ని నెట్టి వేయడం జరిగిందనీ ఆరోపించారు.వెంటనే ఆమె మీద శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకొని ఈ విషయమై సమగ్రమైన విచారణ చేసి విధుల నుంచి తప్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఆస్తి వివాదాన్ని పరిష్కరించాలని ఆందోళన



హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ఉమ్మడి ఆస్తిలో తన వాటా డబ్బులు ఇవ్వకుండా సోదరులు తనని ఇబ్బంది పెడుతున్నారని, తనకు డబ్బులు ఇవ్వకుంటే ఆత్మహత్య శరణ్యమని శనివారం హుజురాబాద్ పట్టణంలో పురుగుల మందు డబ్బాతో దాసరి సదానందం అనే వ్యక్తి ఆందోళన చేపట్టాడు. సదానందం ఆందోళన విషయం తెలుసుకున్న పోలీసులు ఆయనను ఆత్మహత్య చేసుకోకుండా అడ్డుకొని సోదరుల నుండి డబ్బు ఇప్పిస్తామని చెప్పి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ తన సోదరులు దాసరి రాజయ్య, సుదర్శన్‌లు తనకు సోదరులని, ఉమ్మడి ఆస్తి విక్రయించగా తనకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, తన కూతురు వివాహం ఉన్నందున తన డబ్బులు ఇవ్వమంటే తన అన్నదమ్ములు ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. దీంతో తాను ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డట్టు ఆయన తెలిపారు. కాగా పోలీసులు ముగ్గురు అన్నదమ్ములను పిలిపించి సమస్య పరిష్కారం చేస్తున్నారు.

## రాజీ మార్గమే రాజ మార్గం
### - 924 కేసుల పరిష్కారం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:





రాజీమార్గమే రాజమార్గమని హుజురాబాద్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి పి.బి. కిరణ్ కుమార్ తెలిపారు. హుజురాబాద్ కోర్ట్ లో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో 924 కేసులకు పరిష్కారం లభించింది. ఈ లోక్ అదాలత్ లో ఆయన మాట్లాడుతూ క్షణికావేశంలో మనం పద్ధతులు మర్చిపోతామని, తొందర పాటు వల్ల నేరం జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. అన్ని సమస్యలకు మూలం తొందర పాటు అని, రాజీ మార్గమే రాజ మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పద్మ సాయి శ్రీ, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వీణా ప్రణతి, స్పెషల్ జ్యుడీషల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ టి. ఈశ్వరయ్య, హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు యతిపతి అరుణ్ కుమార్, ఏసిపి మాధవి, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎన్. రామ్ ఉపేందర్, ఏజిపి జి. శ్రీనివాస్, ఏ. వెంకటేశ్వర్ రావు, సిఐ కరుణాకర్, పలువురు బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

## యాత్రాదానం కార్యక్రమంతో భాగస్వాములు కావాలి

నర్సంపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

యాత్రాదానం అనే మహోన్నత కార్యక్రమంలో భాగస్వాములు కావాలని నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మీ దాతలను కోరారు. ఈ కార్యక్రమం ద్వారా అనాథలు, నిరాశ్రయ వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులు ప్రసిద్ధ దేవాలయాలు, పర్యాటక ప్రదేశాలు, విహారయాత్రలకు వెళ్లే అవకాశం పొందుతారు. సంతోషకరమైన రోజుల్లో ఈ యాత్ర ద్వారా ఇతరులలోనూ ఆనందాన్ని పంచుకోవచ్చునని సమాజహితానికి ప్రజాప్రతినిధులు, కార్పొరేట్ సంస్థలు, ఎన్జీవోలు ఈ యాత్రాదానం కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరారు. ప్రజలకు మెరుగైన రవాణా సేవలను అందించడంతో పాటు సామాజిక బాధ్యత గల సంస్థగా ముందుకు వచ్చి యాత్రాదానం కార్యక్రమాన్ని ఆర్టీసీ ప్రారంభించి యాత్రాదానం బస్సుల బుకింగ్ కోసం నర్సంపేట డిపో 9959226052, 9866314253 నెంబర్లను సంప్రదించాలని డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మీ తెలిపారు.

## రౌడీషీటర్ బండి శ్రీకాంత్‌పై పీడీ యాక్ట్ అమలు

-నిందితునికి కరీంనగర్ జైల్లో పీడి ఉత్తర్వులు అందజేత
-హత్య, హత్యయత్నాలు, దోపిడీలు, బెదిరింపులు
సహా 20 కేసుల్లో నిందితుడిగా బండి శ్రీకాంత్
-శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై
పిడి యాక్ట్ అమలు చేస్తాం
-జిల్లా ఎస్పి అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:









జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి లోని విద్యానగర్ కు చెందిన బండి అలియాస్ తరాల శ్రీకాంత్ అనే వ్యక్తి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ తరచు ప్రజలను భయభ్రాం తులకు గురి చేస్తూ, సామాన్య ప్రజా జీవనానికి భంగం కలిగిస్తూ గతంలో శ్రీకాంత్ పై రౌడి షీట్ ఓపెన్ చేసి పలు మార్లు కౌన్సెలింగ్ నిర్వహించిన శ్రీకాంత్ ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాకపోవడంతో శాంతి భద్రతలకు తరుచూ విఘాతం కలిగించేలా వ్యవహరిస్తున్నందున పీడి ఆక్ట్ నమోదు చేసి ఉత్తర్వుల కాపీని నిందితునికి కరీంనగర్ జైల్లో అందజేసి చర్లపల్లి జైలుకు తరలించడం జరిగిందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. తెలంగాణా నియంత్రణ చట్టం ప్రకారం నేరాలకు పాల్పడే వారిని నేరస్తుని గా నిర్ధారించి, ఇతని బారి నుండి ప్రజలను రక్షించాలన్న ఉద్దేశ్యంతో జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం పి.డి.యాక్ట్ పెట్టడం జరిగింది. ఇట్టి నిందితునిపై గతంలో హత్య ,పలు హత్యయత్నం లు ,దొంగతనాలు,బెదిరింపులకు పాల్పడిన 20 కేసులు నమోదు కావడం జరిగింది.ఈ సందర్భం గా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ.. సామాన్య ప్రజల భద్రత కోసం నేరప్రవర్తన కలిగిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటాము. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పై పీడీ యాక్ట్ తో పాటు, అవసరమైతే నగర బహిష్కరణ (ఎక్స్టర్న్ మెంట్ ఆర్డర్) కూడా అమలు చేస్తాము. జిల్లా వ్యాప్తంగా ఉన్న రౌడీషీటర్లను నిరంతరం పర్యవేక్షిస్తూ, పునరావృత నేరాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ కృషి నిరంతరం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పీడీ యాక్ట్ ను అమలు చేయడంలో కీలక పాత్ర పోషించిన డిఎస్పి రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ లను జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి పట్టణ శివారులో జాతీయ రహదారిపై శనివారం రాత్రి నడు చుకుంటూ వెళ్తున్న యువ కుడిని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో సదరు యువకుడు అక్కడి కక్కడే మరణించాడు. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలు ఉన్నాయి. ఆసిఫాబాద్ జిల్లా, రుద్రాపూర్ గ్రామానికి చెందిన జీవన్ అనే యువకుడు ఉపాధి కోసం కొంతకాలం క్రితం ధర్మపురి వచ్చాడు. శనివారం రాత్రి వేళలో జాతీయ రహదారిపై నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మరణించాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## నేరాలు-దారుణాలు

## ప్రమాదవశాత్తు వాగులో పడి యువకుడు మృతి

ధర్మపురి, ప్రభాతవార్త:





ధర్మపురి పట్టణానికి చెందిన వీరవేని రాజకుమార్ (22) అనే యువకుడు రెండు రోజుల క్రితం ధర్మపురి మండలం కమలాపూర్ గ్రామ శివారులో గల వాగులో ప్రమాదవశాత్తు పడి మృతి చెందగా శనివారం గుర్తించారు. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడు రాజ్ కుమార్ గత ఆరు నెలల నుండి కమలాపూర్ గ్రామంలో గల ఫిల్టర్ బెల్ట్ లో కాంట్రాక్టు కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఈ నెల 11న రాత్రి వేళలో యధావిధిగా ద్విచక్ర వాహనంపై వెళ్లిన సదరు యువకుడు తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. శనివారం రాజ్ కుమార్ మృతదేహం వాగులో తేలడంతో పోలీసులు మృతదేహాన్ని బయటికి తీయించారు. రాత్రి వేళలో ఫిల్టర్ బెల్ట్ వద్దకు వెళ్లే క్రమంలో ప్రమాదవశాత్తు వాగులో పడి మృతి చెందినట్లు ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు. అలాగే కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు.

## ఐదు క్వింటాల పిడిఎస్ బియ్యం పట్టివేత

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రానికి చెందిన లోకిని స్వామి అనే ఇంటిలో 5 క్వింటాల పిడిఎస్ బియ్యం ఉన్నాయన్న సమాచారం అందుకున్న పోలీసులు అతని ఇంటిపై దాడి చేసి బియ్యంతో పాటు స్వామిని అదుపులోకి తీసుకోని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు టాక్టర్లు పట్టివేత

కోరుట్ల (కథలాపూర్), ప్రభాతవార్త:



కథలాపూర్ మండలంలోని పరిధిలోని తండ్రియాల్ గ్రామ శివారులో గల వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న బోదాసు రాజేష్, బోదాసు అశోక్ అనువారికి చెందిన రెండు ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులు పట్టుకొని పోలీసు వారికి అప్పగిం చారు. ఎస్సై నవీన్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అక్రమంగా ఇసుక, మట్టి తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## అనారోగ్య కారణాలతో ఉరివేసుకుని ఆత్మహత్య

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని లాగలమర్రి గ్రామానికి చెందిన గొల్లపల్లి కిషన్ (48) అనారోగ్య కారణాలతో శనివారం సాయంత్రం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. గ్రామస్తులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు కిషన్ గత ఆరు నెలలుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ, మానసిక పరిస్థితి సరిగాలేకపోవడంతో జీవితంపై విరక్తి చెంది తన ఇంటిలో శనివారం సాయంత్రం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుని భార్య గొల్లపల్లి పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు.

## గ్రామ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



మండలంలోని కాచారం గ్రామంలోని మాజి సర్పంచులు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ని కలిసి గ్రామానికి సంబంధించిన ప్రధాన సమస్యలపై వినతి చేశారు. ఎన్ని వర్షాలు కురిసినా గ్రామానికి వెన్నుముక్కలా ఉండే కొత్తచెరువు ఇప్పటికి కూడా 10 శాతం కూడా వాటర్ స్టోరేజ్ కాలేకపోయిందని, చెరువు నింపేందుకు ఏర్పాట్లు చేయాలని కోరారు. కరెంటు సమస్యలు ఉన్నందున సబ్ స్టేషన్, కాచారం నుండి కొండాపూర్ బైపాస్ లో పాత దారి కాచారం విలేజ్ నుండి వరుద కాల్వ బ్రిడ్జ్ వరకు రెండు కిలోమీటర్ల పైగా అధ్వానంగా మారిందని వివరించగా, సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే లిఫ్ట్ ఇరిగేషన్ వాళ్లతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. గ్రామానికి వరి పంట ఎక్కువ ఉన్నందున కొనుగోలు కోసం స్థలం లేదని వారి దృష్టికి తీసుకెళ్లగా అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా చేయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని సంఘాల పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 77వ వారోత్సవాలు

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



మండలం లోని కొండాపూర్ గ్రామములోసిపిఐ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగా సాయుద పోరాట వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జగిత్యాల జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం మాట్లాడుతూప చరిత్ర లేని బిజెపి అందరి చరిత్రను తనదంటూ ఆపాదించుకుని దుష్ట రాజకీయాలకు పాల్పడుతోందని!! ఆగ్రహం వ్యక్తం చేశారు.!! భూమి భుక్తి,వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన సాయుధ రైతాంగ పోరాటంలో 4000 మంది అమరత్వం పొందినారని, పది లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకే దక్కుతుందన్నారు. ఈనెల 17 న జగిత్యాలలో దేవిశ్రీ గార్డెన్ లో ముగింపు సభ జరుగుతుందని సభకు మెట్పల్లి నుండి జగిత్యాల వరకు బైక్ ర్యాలీ చేపట్టడం జరుగుతుందని, ఈ ర్యాలీలో ప్రజలు!!అందరు పాల్గొని ఈ ముగింపు సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏద్దండి భూమయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు మునుగురి హనుమంతు, కల్వకోట కార్యదర్శి గుగ్గిళ్ళ గంగాధరి, బెక్కెం గంగారాజం, డప్పు కళాకారులు బొల్లి భూమయ్య, బొల్లె రాజయ్య, మునుగురి గంగ నరసయ్య, యదలాపురం గంగరాజం, గ్రా!!మప్రజలు పాల్గొన్నారు.

## సిఐ, ఎస్ఐలకు ఘన సన్మానం

**కోరుట్ల, ప్రభాతవార్త** కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. సురేష్ బాబు కోరుట్ల ఎస్ఐ చిరంజీవి, రెండవ ఎస్ ఐ రామచంద్రం గౌడ్ లకు సీనియర్ నాయకులు బలిజ రాజారెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ కొన్ని రోజుల క్రితం జరిగిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు పట్టణంతోపాటు కోరుట్ల మండలం కోరుట్ల సర్కిల్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంలో పోలీస్ అధికారుల పాత్ర అభినంద నీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు బద్ది మురళి అంబేద్కర్ సంఘ నాయకులు గురు మంతుల సత్తయ్య, బలిజ సంతోష్ కుమార్, సామల వేణుగోపాల్, కండ్లే మైఖేల్ ఉన్నారు.



## అయోధ్య పట్టణాన్ని సందర్శించిన జువ్వాడి నర్సింగరావు

**కోరుట్ల, ప్రభాతవార్త :**

కోరుట్ల పట్టణ శివారులో గల అయోధ్య పట్నం ను శనివారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు స్థానిక మున్సిపల్ కమిషనర్ రవీందర్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ నివాసముంటున్న వడ్డెర జాతి కులానికి చెందిన వారు తమ కాలనీలో నివాసం ఉంటున్న వారు ఎవరైనా మరణిస్తే దహన సంస్కారాలు చేసు కోవడానికి స్థలం ఉంది కానీ అక్కడికి వెళ్లడానికి రహదారి లేని



విషయాన్ని జువ్వాడి నర్సింగరావు కు విన్నవించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన జువ్వాడి నర్సింగరావు మీకు దగ్గరలో ఎక్కడైనా ప్రభుత్వ స్థలాన్ని దహన సంస్కారాలు నిమిత్తం ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్, పుప్పాల ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, అయోధ్యపట్నం కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**

కోరుట్ల నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లబ్దిదారులకు బిల్లుల చెల్లింపులో అధికారులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని, ఈ విషయం



తమ దృష్టికి వచ్చిందని అక్రమ వసులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు కలెక్టర్ కోరారు. కోరుట్ల పట్టణానికి చెందిన ఉదయ్ బేగం ఇటీవల మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేపట్టగా స్థానిక వార్డు అధికారి బిల్లు చెల్లింపు సమయంలో రూ. 15వేల లంచం రూపంలో తీసుకున్నాడని, ఈ విషయం బయటకు రావడంతో సదరు అధికారి తిరిగి ఆ డబ్బులు లబ్దిదారుకు చెల్లించా రన్నారు. కోరుట్ల నియోజకవర్గం లో ఎలాంటి అవినీతికి తావు లేకుండా ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందాలని నియోజకవర్గంలో ఇలాంటి అధి కారులను గుర్తించి చర్యలు తీసుకోవాలని కృష్ణారావు జిల్లా కలెక్టర్ ను కోరారు.

## మండల ఇంచార్జ్ ఎంపీఓ గా శ్రీనివాస్

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):**

మండల ఇంచార్జ్ ఎంపిఓ గా గడల శ్రీనివాస్ కి అదనపు బాధ్యతలు స్వీకరించారు. ములుగు జిల్లా పంచాయతీ అధికారి దేవరాజు ఆదేశాల మేరకు మండలంలోని నల్లగుంట గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న గడల శ్రీనివాస్ కు మండల ఎంపీఓ గా అదనపు బాధ్యతలు అప్పగించినట్లు దేవరాజు తెలిపారు.వెంకటాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి బదిలీవెంకటాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న చందూలాల్ విధులు నిర్వహిస్తున్న క్రమంలో అతనిపై బదిలీ వేటు పడింది. దీంతో లక్నవరం గ్రామపంచాయతీకి బదిలీ చేసినట్లు, వెంకటాపూర్ గ్రామపంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శిగా గతంలో విధులు నిర్వహించిన దూలం రఘు కి బాధ్యతలు అప్పగించినట్లు ములుగు జిల్లా పంచాయతీ అధికారి దేవరాజు పేర్కొన్నారు. అయితే మండల ఇంచార్జ్ ఎంపీఓ గా చందూలాల్ విధులు నిర్వహించారని, బదిలీ వేటుతో నూతన ఇంచార్జ్ ఎంపిఓ ని నియమించినట్లు దేవరాజు తెలిపారు.

# కోరుట్ల వార్త




## సంఘ భవన నిధుల కోసం ఎమ్మెల్యేకు వినతి

**మేడిపల్లి, ప్రభాతవార్త :**

మేడిపల్లి మండల కేంద్రంలోని నాయి బ్రాహ్మణ కుల సంఘం నాయకులు శనివారం వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను కలిసి సంఘం భవన నిర్మాణం తగు నిధులు కేటాయించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించగా, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు నాయి బ్రాహ్మణ కులస్తులు నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజ్, మార్కెట్ మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్, మార్కెట్ కమిటీ సభ్యుడు బలగం రాజేష్, సీనియర్ నాయకులు ఉరుమట్ల నరసయ్య , మార్గం నర్సా రెడ్డి, నాయి బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు మర్రిపల్లి గంగాధర్, రమేష్, గణేష్,గంగాధర్, జగన్ రాజశేఖర్ శ్రీనివాస్, నరసయ్య,గంగాధర్,గణేష్,శ్రీనివాస్ సంఘ సభ్యులు పాల్గొన్నారు

## పెన్షనర్ల సమస్యలపై పోరాడేది టిపిసిఏనే

**కోరుట్ల, ప్రభాతవార్త :**



పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ ముందుంటుందని రాష్ట్ర కార్యదర్శి ,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు.శనివారం కోరుట్ల పట్టణంలో తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ శాఖ కార్యాలయంలో ఆ సంఘం అధ్యక్షుడు పబ్బా శివానందం ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి పెన్షనర్స్ సర్వ సభ్య సమావేశం జరిగింది. కోరుట్ల డివిజన్ పెన్షనర్ల అసోసియేషన్ కు ఇటీవల 5 వ సారి ఏకగ్రీవంగా ఎన్నికయిన సమస్త కార్యవర్గంను హరి ఆశోక్ కుమార్ అభినందిస్తూ సన్మానించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ తమ కోరుట్ల టిపీసీఏ సంఘానికి సహకరిస్తున్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కే.సంజయ్ కుమార్ ,మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ఎం.పి.ధర్మపురి అరవింద్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు లకు కృతజ్ఞతలు తెలిపారు. పెండింగులో ఉన్న డి.ఏ.లతో పాటు పీఆర్సీ సత్వరం మంజూరు తదితర సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. ఈ సమావేశంలో కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక గంగారాం,గౌరవ సలహాదారు గుంటుక సాంబమూర్తి, కోశాధికారి ఎన్.లక్ష్మీ ్మ నారాయణ, ఉపాధ్యక్షుడు ఎం.డి .సైఫోద్దీన్,సంయుక్త కార్యదర్శి టి.రాజయ్య, కోరుట్ల, మేడి పల్లి,కథలాపూర్ మండలాల పెన్షనర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రామప్ప శిల్పకళా అద్భుతం

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):**

మండలంలోని ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని శనివారం అమెరికా దేశానికి చెందిన బ్రాడ్, రాచెల్ లు సంద ర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ విశిష్టతను టూరిజం గైడ్ గోరంట్ల విజయకుమార్ వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రామప్ప టెంపుల్ బ్యూటిఫుల్ అని, రామప్ప ఆలయాన్ని సందర్శించడం అదృష్టమని, ఆలయ శిల్పకళా అద్భుతంగా ఉందని వారు కొనియాడారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట శశి ఉన్నారు.

# కోనరావుపేటలో పశు వైద్యశాల నిర్లక్ష్యం






## -ప్రజల ఆగ్రహం

ప్రభాతవార్త కోనరావుపేట:

కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పశు వైద్యశాలపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రాత్రి 10 గంటలు దాటినా ఆసుపత్రి గేటు మూసివేయక పోవడంతో పాటు, వైద్యాధికారులు సమయానికి అందు బాటులో లేకపోవడం స్థానికులను తీవ్రంగా ఆందోళనకు గురిచేస్తోంది. పశువులకు తక్షణ సేవలు అందక, రైతులు గత 20 రోజుల నుండి మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిస్తున్నారు. రోజు వారీగా కూడా సక్రమంగా విధులు నిర్వర్తించని అధికారులు రాత్రి పూట ఆసుపత్రికి తాళం కూడా వేయకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడుతున్నారు. పశువుల ప్రాణాలతో ఆటలాడుతున్న విధానాన్ని తక్షణం ఆపాలని, వైద్యాధికారుల అలసత్వంపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే జోక్యం చేసుకొని రైతులకు, పశుపోషకులకు అవసరమైన వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కోనరావుపేట మండల ప్రజలు కోరుతున్నారు.

## యువకులు రాజకీయంగా ముందుకు రావాలి

నర్సంపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



యువకులు రాజకీయంగా ముందుకు వచ్చినప్పుడే ప్రజా అభివృద్ధి సాధ్య పడుతుందని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. శనివారం ఇప్పల్ తండాకి చెందిన యువకులు బానోత్ సాగర్,బానోత్ నూతన్,ధరావత్ అనిల్,పితావత్ సునీల్,అజ్మీరా రాజుకుమార్,జాటోత్ నవీన్,ధరావత్ అఖిల్,ధరావత్ జగన్,బానోత్ లోకేష్,ధరావత్ సంజు,జాటోత్ సుమన్,బానోత్ ఈశ్వర్ మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి రాము,సొనబోయిన సిద్దుల ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ అధ్యక్షతన రాణా సమక్ష ్యంలో బిజెపి పార్టీలో చేరారు.ఈ సందర్భంగా రాణా మాట్లాడుతూ బిజెపి దేశంలో సాధిస్తున్న పురోగతి,జాతీయవాద సిద్ధాంతం నచ్చి,ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వానికి ఆకర్షితులై,పేద బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేస్తున్న సేవలు,తెలంగాణ రాష్ట్రంలో మోదీపై, బిజెపి పై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను గుర్తించి పార్టీలోకి విచ్చేస్తున్నారు. తెలంగాణలోని గ్రామ పంచాయితీలకు,ఎంపీటీసీ, జడ్పీటీసీలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి పడకేసింది,ఓడిపోతామన్న భయంతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచినా కూడా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి వెనకడుగు వేస్తుంది.కానీ ఎప్పుడు ఎన్నికలు వచ్చినా,ఎదుర్కోవడానికి బిజెపి సిద్ధంగా ఉందని ,యువకులను రాజకీయంగా ముందుకు తీసుకెళ్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచందర్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబర్ గంగిడి మహేందర్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు బోయిని సుధాకర్, బిజెపైఎంనర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ ఆముదాల రమేష్, జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు పురాణీ దేవేందర్, సుమన్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## 20 లీటర్ల గుడుంబా పట్టివేత

రేగొండ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :

గోరుకొత్తపల్లి మండలంలో అక్రమంగా తరలిస్తున్న 20 లీటర్ల గుడుంబాను పట్టుకున్నట్లు ఎస్సై దివ్య తెలిపారు. శనివారం సాయంత్రం మండలంలోని నిజాంపల్లి శివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా శాంపేట మండలంలోని గంగిరేణి గూడెం నుండి ద్విచక్ర వాహనంపై మాలోతు నరహరి అనే వ్యక్తి 20 లీటర్ల గుడుంబాను తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై దివ్య తెలిపారు. గుడుంబాను తయారుచేసిన, విక్రయించిన కఠిన చర్యలు తప్పవని ఎస్సై దివ్య హెచ్చరించారు.

## 15న శ్రీకృష్ణ జనన పారాయణం 16న ఊరేగింపు సేవ...

### -భక్తులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలి..

### -కాళేశ్వరం ఆలయ ఈఓ ఎస్.మహేష్

కాళేశ్వరం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి అనుబంధ దేవాలయమైన రామాలయంలో ఈ నెల 15న శ్రీ కృష్ణ జనన పారాయణ ఘట్టము సందర్భంగా విశేష పూజ భాగవతం, భజన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ అధికారులు తెలిపారు. కార్యక్రమం అనంతరం తీర్థ ప్రసాదాల వితరణ జరుగుతుందని అన్నారు. 16 మంగళవారం రోజున ఉదయం 9:30 గంటలకు శ్రీ రామాలయం నుండి ఊరేగింపు సేవ, గోపాల కృష్ణ కాలువలు, ఉట్టి కార్యక్రమం నిర్వహించబడుతుందని దేవస్థానం ఈఓ ఎస్ మహేష్ ప్రకటనలో తెలిపారు. భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

## స్వామివారిని సన్నిధిలో జిల్లా అదనపు కలెక్టర్ పూజలు

కాళేశ్వరం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో గల పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు మర్యాదపూర్వక స్వాగతం పలికారు. స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన నిర్వహించారు.

## మంత్రి పొన్నంను కలిసిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి శనివారం కలిసి పలు అభివృద్ధి పనులు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సంపేట బస్టాండ్ లో పలు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సమర్పించినట్లు అదే విధంగా నెక్కొండ బస్టాండ్ ఆవరణంలో సీసీ ఫ్లాట్ఫార్మ్ నిర్మించాలని కోరినట్లు తెలిపారు.

## కలసి ఉంటే కలదు సుఖం..

### -రాజీ మార్గమే ఉత్తమ మార్గం...

### -జిల్లా ప్రధాన న్యాయమూర్తి రమేష్ బాబు

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

రాజీ మార్గాన్ని ఎంచుకొని వివాదాలు లేని జీవితాలను గడపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ సి.హెచ్.రమేష్ బాబు అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణాల్లో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ..చిన్న చిన్న విషయాల్లో పంతాలకు పోయి గొడవలు పెట్టుకుంటే నష్టమే తప్ప లాభం ఉండదన్నారు. జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకొని రాజీ పడి కేసుల్లో నుండి బయటపడాలని జడ్జి తెలిపారు. సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజ్ మాట్లాడుతూ..క్షమా గుణాన్ని కలిగివుండడం గొప్ప విషయం అన్నారు. ప్రతిఒక్కరు సోదరభావంతో మెలగాలని వారు తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో పెద్ద ఎత్తున కేసులు పరిష్కారం అయ్యాయన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్.దిలీప్ కుమార్ నాయక్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, అడిషనల్ ఎస్.పి. నరేష్ కుమార్, జిల్లావైద్య ఆరోగ్య శాఖ అధికారి మధుసూదన్, లేబర్ కమిషనర్ వినోద, గవర్నమెంట్ ప్లీడర్ బొట్ల సుధాకర్, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి. శ్రీనివాస చారి, ప్రధాన కార్యదర్శి వి. శ్రావణ్ రావు, బెంచి మెంబర్లు ఎం.డి. లతీఫ్, అబ్దుల్ కలాం, మంగళపల్లి రాజ్ కుమార్, రావుల రమేష్, కనపర్తి కవిత, మొయినుద్దీన్, సంధ్య, నాగవత్ తిరుమల, పోలీసు అధికారులు పి.కుమార్, ఏ.నరేష్ కుమార్, కర్ణాకర్ రావు, వెంకటేశ్వర్లు, బ్యాంకు ప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితునికి తోట జనార్ధన్ పరామర్శ

కాటారం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని అంగడి బజార్‌కు చెందిన తాళ్లపెల్లి రవిశంకర్ తీవ్ర జ్వరం, వాంతులతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వారిని కాటారం మాజీ ఎంపిటీసీ తోట జనార్దన్ శనివారం పరామర్శించారు. వారివెంట చిదినేపల్లి, చింతకాని మాజీ సర్పంచ్‌లు పూర వెంకటేశ్వర రావు, మండల లక్ష్మారెడ్డి, కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు చెన్నూరి అశోక్, రజనీకాంత్ తదితరులు ఉన్నారు.

## గుంతలను పూడ్చిన జీపి సిబ్బంది

కాటారం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని గారెపల్లి అంబేద్కర్ కూడలిలో గల మూల మలుపు వద్ద గుంతలు పడడంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడింది. దీంతో స్పందించిన గ్రామ పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ షఫీర్ ఖాన్ గ్రామ పంచాయతీ సిబ్బందితో సిమెంట్, కంకర, ఇసుకతో గుంతలను పూడ్చి వేయించారు. అనేకమార్లు ప్రధాన కూడలిలలో గుంతలు ఏర్పడగా గతంలో పోలీస్ అధికారులు గుంతలను పూడ్చి వేయించారు. నిత్యం వాహనాల రద్దీ ఉన్న ప్రాంతంలో అధికారులు స్పందించి గుంతలు మరోమారు ఏర్పడకుండ శాశ్వత పరిష్కారం చూపాలని మండల ప్రజలు, ప్రయాణీకులు కోరుతున్నారు.

## ప్రభుత్వం పెన్షన్లను వెంటనే పెంచాలి

దుగ్గొండి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

రాష్ట్రంలోని వికలాంగులు వృద్ధులు వితంతువులకు, ఆసరా పెంచిందారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు పెంచి ఇస్తామన్నపెన్షన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 15వ తేదీన మండల కార్యాలయాల ముందు నిర్వహించే మహాధర్నాలను వరంగల్ జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కార్యాలయాల ముందు జయప్రదం చేయాలని ఎం ఎస్పీ జాతీయ నాయకులు వరంగల్ జిల్లా ఇన్చార్జి వంగూరు ఆనందరావు మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళ్ళు తెరిచి రాష్ట్రంలోని వృద్ధులు వితంతువులు వికలాంగులు మరియు ఆసరా పెంచిందారులకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రంలో పెన్షన్లను పెంచి వెంటనే అమలు చేయాలని లేనియెడల రాష్ట్రంలోని వృద్ధులు వితంతువులు వికలాంగులు మరియు ఆసరా పెన్షన్ దారులు ఆగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వం గురికాక తప్పదని హెచ్చరించారు పక్క రాష్ట్రంలో ఆంధ్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల హామీ ప్రకారం తాను మాట ఇచ్చిన మేరకు తన రాష్ట్రంలోని వృద్ధులు వితంతువులు, వికలాంగులకు మరియు ఆసరా పెన్షన్ దారులకు పెన్షన్లు పెంచి ఇస్తుంటే తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలు వచ్చి 20 నెలలు దాటిన ఇప్పటివరకు పెన్షన్లు ను పెంచి ఇవ్వటంలో అలసత్వం వహించటం సరికాదన్నారు. ఈ సభలో పార్లపల్లి సదానందంమాదిగ, నల్లబెల్లి పద్మ, కర్రం చిన్న, కట్టయ్య, బొట్టుకే నాగమ్మ, నల్లవెల్లి చంద్రయ్య, కన్నం కట్ట మల్లయ్య, బొటిక లచ్చమ్మ, నల్లబెల్లి బిక్షపతి, నల్లబెల్లి పాణి, రామదాసు శ్రీను పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితునికి తోట జనార్ధన్ పరామర్శ

కాటారం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని అంగడి బజార్‌కు చెందిన తాళ్లపెల్లి రవిశంకర్ తీవ్ర జ్వరం, వాంతులతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వారిని కాటారం మాజీ ఎంపిటీసీ తోట జనార్దన్ శనివారం పరామర్శించారు.

# రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**◆నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు**

మెట్ పల్లి,ప్రభాతవార్త:

రాష్ట్రంలో రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. మండలంలోని ఆత్మనగర్ శివారులో వరద కాలువ నీటితో మునిగిన పంట పొలాలను ఇరిగేషన్ అధికారులతో కలిసి శుక్రవారం జువ్వాడి నర్సింగరావు పరిశీలించారు. ఈసందర్భంగా నీట మునిగి, నష్టపోయిన పొలాలకు నష్టపరిహారం ఇప్పించాలని రైతులు జువ్వాడి నర్సింగ్ దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. అనంతరం నర్సింగరావు మాట్లాడుతూ.. వరద కాలుబ్యాక్ వాటర్ ను మళ్లీ రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే పెద్ద చెరువు నుండి వచ్చే వాటర్ కాలువ నుండి యధావిధిగా వెళ్లేలా



చేయించాలని జువ్వాడి నర్సింగరావు ను ఆత్మకూర్, ఆత్మనగర్ సంబంధించిన రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు తిపిరెడ్డి అంజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి, ఎక్స్ ఎంపీపీ పాలెపు నీల, నేరేళ్ల శ్రీధర్, రాయల్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# మారంపల్లి శ్రీనివాస్‌కు ఘన నివాళులు

మెట్ పల్లి,ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు మారంపల్లి శ్రీనివాస్ కు బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని వెల్లుల్ల గ్రామంలో శనివారం ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు కొమ్ముల రాజుపాల్ రెడ్డి మాట్లాడుతూ.. మారంపల్లి శ్రీను బ్బాల్య నుండే స్వయం సేవకుడి గా, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకుడిగా భారతీయ జనతా పార్టీ మెట్పల్లి మండల పార్టీ అధ్యక్షులుగా, నిజాంబాద్ పార్లమెంటు కో కన్వీనర్ గా, వేంపేట గ్రామ ఉపసర్పంచ్ గా, సర్పంచ్ గా ప్రముఖ న్యాయవాదిగా అటు గ్రామానికి మెట్పల్లి మండల భారతీయ జనతా పార్టీకి విశేషమైన సేవలందించి అకాల మరణం చెందడం తీవ్ర దిగ్భ్రాంత కరమైన విషయమని అన్నారు. ఆయన మృతి మెట్పల్లి మండల భారతీయ జనతా పార్టీకి తీవ్ర లోటు అని, వారు ఎక్కడున్నా వారి యొక్క పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని వారి యొక్క కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని ప్రార్థించారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జంగిటి శ్రీధర్, మేడిచెల్మల రవి, మండల నాయకులు చింతకుంట దేవేందర్, నలిమెల నరసింహారెడ్డి, గాజవేని మహేష్, గంట రాజేశ్వర్, ఏలేటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఇల్లెందుల శ్రీనివాస్, బత్తిని శంకర్ గౌడ్, జిల్లా నాయకులు పీసు రాజేందర్, కస్తూరి లక్ష్మీనారాయణ, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇంఛార్జీలు తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘం పర్సన్ ఇంచార్జిగా అసద్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని మెట్ల చిట్టాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పర్సన్ ఇంచార్జి గా ఎండీ అసద్ శనివారం చిట్టాపూర్ సొసైటీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. సహకార సంఘాల కు ఎన్నికైనా పాలక వర్గాల గడువు ఈ ఏడాది ఫిబవరి 14న ముగియడంతో, రాష్ట్ర ప్రభుత్వం ఆరు నెలలు పదవీకాలం పాటు పొడగించడం జరిగింది. దీంతో వారి పదవీకాలం ఆగస్టు 14 వ ముగియడంతో మరో ఆరు నెలల పాటు పొడిగిస్తున్నట్లు ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది, కానీ సొసైటీల్లో నిధుల దుర్వినియోగం, అవకతవకలు, అక్రమాలు, నిబంధనలు పాటించకపోవడంతో నియమించిన పాలక వర్గాన్ని ప్రభుత్వం రద్దు చేసి అందులోని అధికారులకు ఇన్చార్జీగా బాధ్యతలను అప్పగించడం జరిగిందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీంతో మెట్ల చిట్టాపూర్ పిఏసీఎస్ కు పర్సన్ ఇంచార్జి గా ఎండీ అసద్ ను నియమించడం జరిగింది. ఈకార్య క్రమంలో సొసైటీ సీఈవో తిరుపతి, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## అదనపు కలెక్టర్‌ను సన్మానించిన ఫోర్త్ క్లాస్ ఉద్యోగులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా రాజ గౌడు ను తనంగా బాధ్యతలు స్వీకరించారు. శనివారం జగిత్యాల జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు క్యారంగుల అరుణ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ రాజగౌడ్ ఛాంబర్ కు వెళ్లి పూల బొకే అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యూ. నారాయణ, నజీమోద్దిన్, చాంద్ పాషా, శంకర్, రత్నం, సుజనా, సతీష్, శ్రీనివాస్, మోహన్, భాగ్య, రాజు, శేఖర్ రెడ్డి, శేఖర్ తదితరులున్నారు.

## విధులకు ఆటంకం కలిగించిన వారిపై పోలీసులకు ఫిర్యాదు

మెట్ పల్లి,ప్రభాతవార్త:

పట్టణంలోని వెంకటరావుపేట శివారులో అటవీ ప్రాంతంలో శనివారం రాత్రి అక్రమ మొరం తరలిస్తున్న వారిని అటవీశాఖ డిప్యూటీ రేంజ్ అధికారి అరుణ్ అడ్డుకునే ప్రయత్నంలో.. మొరం తరలిస్తున్న వ్యక్తులు అక్కడే బైటాయించి అడ్డుకోవడంతో డిప్యూటీ రేంజ్ అధికారి అరుణ్ పోలీసులకు పిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈవిషయాన్ని ఫారెస్ట్ అధికారి పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లినా వినకుండా అడ్డుకున్నారని పిర్యాదు చేసారు.




# మెట్‌పల్లి వార్త



## బిజెపి ఆధ్వర్యంలో పట్టణ సేవా పక్షం కార్యాశాల నిర్వహణ



మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త :

బిజెపి ఆధ్వర్యంలో పట్టణ సేవా పక్షం కార్యాశాల నిర్వహించిన పట్టణ అధ్యక్షులు బోడ్ల రమేష్ ఆధ్వర్యంలో శనివారం బిజెపి పార్టీ కార్యాలయంలో సేవ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ సెప్టెంబర్ 17 న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని అక్టోబర్ 2 వరకు నిర్వహించే సేవా పక్షం కార్యక్రమాలను వివరించడం జరిగింది. అలాగే దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని నిర్వహించి దివ్యాంగులకు, పేదలకు సహాయాలు చేయాలని స్వచ్ఛ భారత్ 2 కె రన్, ప్రవాస్ మొక్కలు నాటడం దీన్ దయాల్ ఉపాధ్యాయునికి నివాళులు అర్పించడం, ఖాది వస్త్రాలు కొనుగోలు చేయడం మహాత్మాగాంధీకి, లాల్ బహుదూర్ శాస్త్రి లకు నివాళుల ర్పించలని బూత్ అధ్యక్షులకు వార్డ్ ఇంచార్జ్ లకు పట్టణ కార్య వర్గానికి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నరేందర్ రెడ్డి బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధోనికెల నవీన్ జిల్లా కార్యదర్శి కస్తూరి లక్ష్మీనారాయణ పట్టణ ప్రధాన కార్యదర్శి లు సుంకేట విజయ్, కుడుకల రఘు, ఉపాధ్యక్షులు మద్దెల లావణ్య, జ్నాగుల అనిల్, బోడ్ల నాగేష్, చెట్లపెల్లి సత్యనారాయణ గౌడ్, తోగిటి రమేష్ జెట్టి రూపేష్, సుంకే అశోక్, పట్టణ కార్యదర్శులు ముక్క నరేష్, అరిగెల రాకేష్, కాదాసు శ్రీనివాస్, మొగిలిపాక రాజయ్య, గుంటుక హనుమాన్లు, దండికే నరసయ్య, కోశాధికారి తల్లోజు భాస్కర్, బూత్ అధ్యక్షులు మాధస్తు సాయి ప్రసాద్, గోపిడి జలంధర్, గుండెవేని శేఖర్, నాయకులు తోకల సత్యనారాయణ, కొల్లేపు శ్రీనివాస్, భోగ దత్తు, యువర్ మోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శి కలికోట శ్రీకాంత్ , భీమ్నాథ్ విజయ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జడ్పీటీసీ కుటుంబసభ్యులను పరామర్శించిన ప్రజాసంఘాల నాయకులు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మెట్‌పల్లి మాజీ జడ్పీటీసీ కాటిపల్లి రాధ శ్రీనివాస్ రెడ్డి కుమారుడు శ్రీకర్ రెడ్డి వినాయక చవితి రోజున ప్రమాదవశాత్తు పెద్దపూర్ ఎస్ఆర్ఎస్పీ కెనాల్లో పడి, మృతిచెందగా.. వారిని ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ పెద్దాపూర్‌లో శనివారం పరామర్శించారు. అలాగే రైతు సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, మున్నురుకాపు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బండారి శంకర్, టిఎవైఎస్ కోరుట్ల అధ్యక్షుడు శనిగారపు రాజేష్ లు కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డిని కలిసి తమ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలి

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా చేసే కార్యక్రమాలపై నాయకులు,కార్యకర్తలు కార్యాచరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను విజయవంతం చేసే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉన్నది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ జూకంటి అ ఖిల్,జిల్లా కోశాధికారి ఆసాని లింగారెడ్డి,ప్రధాన కార్యదర్శిలు ఇటికల రాజు,కోసిని వినయ్,ఉపాధ్యక్షులు రెడ్డిమల్ల ఆశీర్వాద్,కొడం భవిత,ఇటికల



మహేందర్,బూత్ అధ్యక్షులు కర్నె గణేష్,కరెండ్ల రవీందర్ రెడ్డి,బోల్గం భాస్కర్, రాజేందర్,అమరగొండ రాజు,గోనెపెల్లి శ్రీనివాస్,కాళి చరణ్,నాగుల శ్రీనివాస్,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..




## కట్ట మైసమ్మ ఆలయానికి మెట్ల నిర్మాణం

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో గ్రామ కట్ట మైసమ్మ ఆలయానికి లక్ష రూపాయల వ్యయంతో కట్ట మైసమ్మ యూత్ సభ్యులు మెట్ల ను నిర్మించారు. ఈ మేరకు యూత్ సభ్యులు,ప్రజా ప్రతినిధులు,నాయకులు కట్ట మైసమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయంతో పాటు మెట్లు నిర్మించి యువతకి ఆదర్శంగా నిలిచిన కట్ట మైసమ్మ యూత్ సభ్యులను గ్రామస్తులు అభినందించారు. అనంతరం యూత్ సభ్యులు మాట్లాడుతూ యువత సేవా కార్యక్రమాలు చేస్తూ గ్రామంలో ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ కోడూరి భాస్కర్ గౌడ్, ఫ్యాక్స్ మాజీ చైర్మన్ పబ్బతి విజయేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ మాట్ల మధు, ఫ్యాక్స్ డైరెక్టర్ లు గణేష్ గౌడ్, అబ్బడి అనిల్ రెడ్డి,మల్లయ్య,పరుశురాం గౌడ్, కనకయ్య,మనోజ్ గౌడ్,యూత్ అధ్యక్షుడు ప్రవీణ్,యూత్ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## కమ్యూనిస్టులతోనే పోరాటాలు సాధ్యం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటములో కమ్యూనిస్టులే కీలక పాత్ర పోషించారని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ పేర్కొన్నారు. వారోత్సవాల్లో భాగంగామండలంలోని గాలిపల్లి గ్రామంలో కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి స్మారక స్థూపానికి శనివారం ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం హిందూ ముస్లిం మధ్య జరిగింది కాదని,నిజాం సైనిక తొత్తులైన పెత్తందారులకు తెలంగాణ ప్రజలకు మధ్య జరిగిన పోరాటమని అన్నారు. నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట నిర్మాణంలో ఒక్కరైన బద్దంఎల్లారెడ్డి ప్రజల్ని ఎంతో చైతన్యం చేసి ఎన్నో రోజులు జైలు జీవితం గడిపారని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోడం రమణ,జవ్వాజి విమల, జిల్లా కమిటీ సభ్యులు గన్నేర



నర్సయ్య, సూరం పద్మ, ముక్తి కాంతా అశోక్,గురుజాల శ్రీధర్,సావణ పెల్లి రాములు, గరిగే రవి,బిక్షపతి,సామ నరసింహ రెడ్డి,అశోక్, సావణ పెల్లి ప్రభాకర్,నాగరాజ్ పాల్గొన్నారు

# కుల గణన పకడ్బందీగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించింది

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



దేశంలోనే కుల గణన పకడ్బందీగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం జరిగిందని సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూల గణన చేసిన సర్వేతో కేంద్ర ప్రభుత్వం బిజెపిలో వణుకు పుట్టిందని అన్నారు. బీసీ ఎంపీలుగా బండి సంజయ్, లక్ష్మణ్ కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు చట్ట రూపకంగా చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో యూరియా సమస్యగా బిఆర్ఎస్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని భయభ్రాంతులకు గురి చేస్తుందన్నారు. మన జిల్లాకు యూరియా 21 టన్నులు అవసరం ఉంటే కేంద్ర ప్రభుత్వం ఇప్పటికి 15000 మెట్రిక్ అందించడంతో ప్రజలకు సరఫరా చేయడం జరిగిందన్నారు. 6, మెట్రి టన్నుల యూరియా జిల్లాకు అవసరం ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా యూరియా కొరత ఉండకుండా సరపరచేయాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర ఎరువుల శాఖ మంత్రి కి ఉత్తరాలు రాయడం జరుగుతుందని ఢిల్లీ వెళ్లి సమస్యను తెలపడం జరిగిందన్నారు. టిఆర్ఎస్ కార్యకర్తలతో సమస్యను ఉధృతంగా చేస్తున్నారన్నారు. యూరియా సమస్యపై కేటీఆర్ అవగాహన లేకుండా మాట్లాడడం జరుగుతుందన్నారు. 9 సంవత్సరాలు రాష్ట్రంలో అధికారము ఉండి కూడా యూరియా ఎక్కడినుండి వస్తుంది అవగాహన లేకుండా మాట్లాడడం జరుగుతుందన్నారు. బిజెపి ప్రాంత పాలిత రాష్ట్రాలలో యూరియా కొరత లేదు కానీ, తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టే యూరియా సరఫరా లో కేంద్ర ప్రభుత్వం చేయడం లేదన్నారు. కల్వకుంట్ల కుటుంబంలోని కవితని అవినీతి పాలన జరిపారని చెప్పడం జరిగిందన్నారు. హరీష్ రావు సంతోష్ రావు ఎవరికి వారే దోచుకోవడం జరిగిందన్నారు నేరెళ్ల ఘటనకు సంతోష్ రావు బాధ్యులు అన్న విధంగా కవిత మాట్లాడటం జరిగిందన్నారు. తెలంగాణలో యూరియా సమస్య ఉందని కాంగ్రెస్ ఎంపీలందరూ గళం విప్పి ఆందోళన చేయడం జరిగిందన్నారు. త్వరలోనే యూరియా రైతులందరికీ అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, గడ్డం నరసయ్య, ఆకునూరి బాలరాజ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా మల్లేశం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



ఎస్టీయు జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా ఆరుకుటి మల్లేశం శనివారం ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు. మండలములోని గాలిపల్లి గ్రామానికి చెందిన మల్లేశం ఆరెపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు గా పనిచేస్తున్నారు. నూతన అధ్యక్షులు మాట్లాడుతూ ఎస్టీయూ సంఘ బలోపేతానికి, ఉపాధ్యాయ సమస్యల సాధనకై తనవంతు కృషి చేస్తానని అన్నారు.

## మాజీ ఎంపీపీ జన్మదిన వేడుకలు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మండల మాజీ ఎంపీపీ గుడిసె అలయ్య జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రములో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఉట్కూరి వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి సంజీవ్,కొలపూరి అంతగిరి,మాజీ ప్రజాప్రతినిధులు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయునికి ఎమ్మెల్యే సన్మానం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికైన బద్దం రవీందరరెడ్డిని స్థానిక ఎమ్మెల్యేకవ్వంపల్లి సత్యనారాయణ శనివారం సన్మానించారు. మండలంలోని కందికట్కూర్ ప్రాథమిక పా ఠశాలలో ప్రధాన ోపాధ్యా యయులుగా పని చేస్తున్న రవీందర్ రెడ్డిని కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపీపీలు ఉట్కూరి రమణ రెడ్డి,గుడిసె ఐలయ్య యాదవ్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు వెలిశాల జ్యోతి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి సంజీవ్,మాజీ సర్పంచ్ లు శ్రీలత నరేందర్ రెడ్డి,అన్నాడి రవీందర్ రెడ్డి, రమేష్,నీలం అంజయ్య, ముత్యం అమర్,యాస తిరుపతి పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ ఆధ్వర్యంలో 18,208 కేసుల పరిష్కారం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త




చిన్న చిన్న తగాదాలతో కోర్టుల చుట్టూ తిరగకుండా సమస్యలు పరిష్కరించుకోవాలనీ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీరజ అన్నారు. శనివారం జిల్లా కోర్టు కార్యాలయంలో నిర్వహించిన జాతీయ లోక్ ఆదాలత్ లో 18208 కేసులను పరిష్కరించడం జరిగిందని అన్నారు. రూ.3,06,77,036/ లను నష్ట పరిహారంగా ఇప్పించడం జరిగిందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. మోటార్ వాహన ప్రమాద కేసులు 06 ,సివిల్ తగాదాలు 07 క్రిమినల్ కేసులు 284, ఎక్సైజ్ కేసులు 18 చెక్ బౌన్స్ కేసులు 13, కుటుంబ తగాదాలు 11 సైబర్ క్రైమ్ 80 , బ్యాంకు కేసులు : 141 బిఎస్ఎన్ఎల్ 25 , డ్రంక్ అండ్ డ్రైవ్ 2384, ట్రాఫిక్ చలాన్ కేసులు 15,239 పరిష్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్జీలు రాధిక జస్వాల్, పుష్పలత, అదనపు ఎస్పీ చంద్రయ్య, న్యాయవాది శ్రీనివాసరావు , చింతాజ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్యవైశ్య అభ్యున్నతే లక్ష్యంగా కృషి

### రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:









ఆర్యవైశ్యుల అభ్యున్నతి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కాల్వ సుజాత అన్నారు. శనివారం మల్యాల ఎక్స్ రోడ్డులో ఫంక్షన్ హాల్ లో శ్రీ వాసవి ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ పబ్బ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య ఉపాధ్యాయ ఉత్సవ్ 2025 పేరిట సుమారు 250 మంది ఆర్యవైశ్య ఉపాధ్యాయులు, అధ్యాపకులకు సన్మాన మహోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కాల్వ సుజాత ముందుగా వాసవి మాత చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఆర్యవైశ్యుల సంక్షేమానికి, సంఘాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కృషి చేస్తున్నారన్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్కు రూ.25 కోట్ల నిధులను కేటాయించడం జరిగిందన్నారు. ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరముందన్నారు. సేవా భావంతో వాసవి ట్రస్ట్ పలు కార్యక్రమాలు నిర్వహిస్తుండడం సంతోషకరమన్నారు. మునుముందు మరిన్ని సమాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఈకార్యక్రమంలో వాసవి ట్రస్ట్ వ్యవస్థాపకుడు పబ్బ శ్రీనివాస్, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు లింబాద్రి, మాజీ అధ్యక్షుడు కొత్త సురేశ్, జడ్పీ మాజీ చైర్పర్సన్ దావ వసంత సురేశ్, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, ఆర్టీఏ సభ్యుడు కంటాల శ్రీనివాస్, మెట్పల్లి, జగిత్యాల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు మైలారపు రాంబాబు, వూటూరి నవీన్, పల్లెర్ల రాజు, నూనె శ్రీనివాస్, దువ్వ రాజు, గుండ శ్రీకాంత్, కాసం రాజశేఖర్, కొత్త సునీల్, నూనె శ్రీనివాస్,గుండా కార్తిక్, చెట్ల పవన్ ఆర్యవైశ్య సంఘం జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు దువ్వ లావణ్య రాజు, అవోపా జిల్లా అధ్యక్షుడు రాజేశుని శ్రీనివాస్, వేములవాడ ఆర్యవైశ్య సత్రం చైర్మన్ బుస్స శ్రీనివాస్,, ఇతర ఆర్యవైశ్య సం ఘ నాయకులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సంక్షేమానికి కృషి

### జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

పెన్షనర్ల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ అన్నారు.శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన జగిత్యాల జిల్లా తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ సంఘ కార్యవర్గం జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేని కలిసి పుష్పగుచ్చము అందించి పరిచయమయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెన్షనర్ల పిలుపు పత్రికలను ఆవిష్కరించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పెన్షనర్లు సమాజ మార్గదర్శకులని,వారి సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళతానన్నారు.పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తున్న హరి ఆశోక్ కుమార్ ను,వారి సంఘ ప్రతినిధులను అభినందించారు. పెన్షనర్ల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించడంలో మా రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో అన్ని సంఘాల కంటే ముందున్నదన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, కార్యదర్శి పి.సి.హన్మంత్ రెడ్డి,సహాయ అధ్యక్షుడు బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు, ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి సయ్యద్ యూసుఫ్,సంయుక్త కార్యదర్శులు దిండిగాలవిఠల్,కట్ట గంగాధర్,ఎం.డి.ఇక్బాల్,జాఫర్, ఉప్పుగళ్ల మురళీధర్,యాకూబ్ హుస్సేన్,మల్యాల అధ్యక్షుడు ఎం.డి.యాకూబ్, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్ పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు,రాయికల్ అధ్యక్షుడు వై.వేణుగోపాల్ రావు,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్ పాల్గొన్నారు.

## పట్టణాల అభివృద్ధిపై ప్రభుత్వం పత్యేక దృష్టి

- అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేయాలి
- పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి
- ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రభుత్వం పట్టణాల అభివృద్ధికై ప్రత్యేక దృష్టి పెట్టిందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ 9వ వార్డులో 1 కోటి 25 లక్షలతో సిసి రోడ్డు డ్రైనేజీ అభివృద్ధి పనులకు శనివారం శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో మోలిక వసతులు కల్పన పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగింది.1 కోటి 50 లక్షల తో రామాలయం నుండి కెనాల్ వరకు రోడ్డు పురుద్ధరణ చేయటం జరిగింది ధరూర్ క్యాంప్ లో నూతనంగారూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్ మెంట్ ట్రైనింగ్ సెంటర్,ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణం జరుగుతున్నాయి.పట్టణంలో ప్రతి మైదానం లో బాస్కెట్ బాల్ వాలి బాల్ కోర్టు లు ,ఓపెన్ జిమ్ లు,పార్కులు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయటం జరిగింది.

### జగిత్యాలలో విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యం



రాష్ట్రంలోనే అత్యధిక డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం జగిత్యాలలో చేపట్టడం జరిగింది. రాష్ట్రంలోనే 141 మున్సిపాలిటీలలో అత్యదిక నిధులు జగిత్యాల కు మంజూరు అయ్యాయి..ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ ఓద్ది శ్రీలత రామ్మోహన్ రావు,అడువల లక్ష్మణ్,మాజీ రామాలయ చైర్మెన్ బ్రహ్మాండబెరి నరేష్,శరన్, గౌరిశెట్టి హరీష్, బాలే శంకర్,సాగర్ రావు,నాయకులు,అధికారులు, వార్డు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల వార్త

## పదిహేనవ రోజుకు చేరిన అష్టాదశ పురాణ మహా యజ్ఞం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:





జిల్లా కేంద్రంలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం గీత భవన్ లో అంగరంగ వైభవంగా జరుగుతున్న అష్టాదశ పురాణ మహా యజ్ఞం శనివారం రోజున 15వ రోజుకు చేరింది.మంచిర్యాల వాస్తవ్యులు 200 సప్తాహాలు పూర్తి చేసుకున్న బ్రహ్మశ్రీ బుర్రా భాస్కర శర్మ శనివారం కూర్మ పురాణం లోని వివిద గట్టాలను ఆచార్యులు కండ్లకు కట్టినట్టుగా వివరించారు.కూర్మ పురాణం వింటూ శ్రోతలు ఈనాటి కార్యక్రమంలో నిమగ్నం అయ్యారు. ఈ నాటి కార్యక్రమంలో నిర్వాహకులు గంప రజిని, నార్ల రజిని, పాత రాధ,కార్యక్రమం సమన్వయకర్త ప్రముఖ వ్యాక్యాత,గీత భవన్ కార్యదర్శి పాం పట్టి రవీందర్, భక్తులు. పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను కలిసిన మాజీ మంత్రి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మాజీ మంత్రివర్యులు , తెలంగాణ మొదటి ఆర్థిక సంఘం చైర్మన్ జి. రాజేశం గౌడ్ మాజీ మంత్రివర్యులు, సిరిసిల్ల శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కే.టీ.ఆర్) ని నంది నగర్ లోని వారి నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి చర్చలు జరిపారు.సమావేశ సమయంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన చర్యలు, ప్రజాసంక్షేమ కార్యక్రమాలను మరింత బలపరచడం, వివిధ సామాజిక వర్గాల అవసరాలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. రాష్ట్రానికి సంబంధించిన కీలక విషయాలు, భవిష్యత్ కార్యాచరణపై పరస్పర అభిప్రాయాలను పంచుకున్నారు. సమాజంలోని ప్రతి వర్గానికి ఉపయోగపడేలా రాజకీయ నాయకులు కలిసి పనిచేయాలని, ప్రజల అవసరాలను గుర్తించి ముందడుగు వేయాలని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. పరస్పర అవగాహనతో ముందుకు సాగాలని, రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని సమక్షంలో ఉన్న నాయకులు పేర్కొన్నారు.ఈ సమావేశం రాజకీయ పరంగా ఎంతో కీలకమైనదిగా, భవిష్యత్ కార్యక్రమాలకు దారి చూపేలా సాగిందని తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో రాజేశం గౌడ్ తో పాటు లోక్ జనశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ వికాస్ మరియు ఎన్.ఆర్.ఐ శ్రీ విష్ణు ప్రకాష్ కూడా పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## అల్ఫోర్స్ లో ఉపాధ్యాయులకు ఘన సన్మానం

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:

హిందీ భాష ప్రాచీనమైన దేవనగిరి లిపి నుండి ఆవిర్భవించినదని, జాతీయ భాషగా ఏర్పాటు చేయడం జరిగిందని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో ముందస్తు జాతీయ హిందీ దివస్ ను పురస్కరించుకొని ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.హిందీ భాష ద్వారా ఎన్నో అవకాశాలు ఉంటాయన్నారు.హిందీ భాష మాట్లాడడం వారికి ఉపాధి అవకాశాలు చాలా ఉంటాయని తెలిపారు. హిందీ భాష ద్వారా దేశంలోనే కాకుండా ఇతర దేశాలలో సైతం ఈ భాష ద్వారా పలు అవకాశాలను పొందగలుగుతామని అభిప్రాయపడ్డారు. హిందీ భాషలో ఉన్న మాధుర్యం చాలా గొప్పనైనదని ప్రతి ఒక్కరూ హిందీ భాషను



అలవాటు చేసుకోవాలని, భావ ప్రసార పద్ధతులను పెంపొందించుకోవచ్చని చెప్పారు.హిందీలోని పలు కవితలు,రచనలు ఆలోచింపజేసే విధంగా ఉండడమే కాకుండా ఉల్లాసాన్ని కలిగిస్తాయని చెప్పారు.హిందీ భాష అభివృద్ధికి కృషిచేస్తూ విద్యార్థుల్లో హిందీభాష పట్ల మక్కువ పెంచుతున్న హిందీ ఉపాధ్యాయులనుఈ సందర్భంగా ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాలప్రిన్సి పాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పారమిత ఉపాధ్యాయుల రంగేళి సాంజ్ వేడుకలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



కరీంనగర్ పట్టణ శివారులోని మహాలక్ష్మి కన్వెన్షన్లో సుమారు 700 మంది పారమిత ఉపాధ్యాయులు రంగేళి సాంజ్ అనే పేరుతో సాంస్కృతిక కార్యక్రమాలు ఆనందోత్సాహాల మధ్య శనివారం జరుపుకున్నారు.పారమిత విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాద రావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఉపాధ్యాయులందరూ వివిధ నృత్యాల





తో,పాటలతో,ఉపన్యాసాలతో,నాటికలతో అందరిని ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాదరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధననే కాకుండా నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఉల్లాసవంతమైన జీవితాన్ని గడపడానికి అప్పుడప్పుడు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. పారమిత గత 30 సంవత్సరములనుండి ఇలాంటి కార్యక్రమాన్ని చేపడుతూ వారి మనసులలో ఆనందాన్ని నింపుతున్నామని సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఇలాంటి కార్యక్రమాలద్వారా ఉపాధ్యాయులు తమను తాము మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకుంటారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన,అనూకర్ రావు, రష్మిత,రాకేశ్, ప్రాచీ, వి.యు.యం.ప్రసాద్,వినోద్ రావు,హన్మంతరావు,ప్రధానోపాధ్యాయుడు బాలాజీ, ప్రశాంత్, శ్రీకర్, గోపీకృష్ణ, శర్మిష్ఠ, కవితాప్రసాద్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

## మహిళా సీఐ శ్రీలత మీద శాఖపరమైన చర్యలు తీసుకోవాలి

**భారతీయ నవజీవన్ పార్టీ జాతీయ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ డిమాండ్**

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:

ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల కోసం ఏబీవీపీ చేపట్టిన ధర్నాలో యువతిపై దాడి చేసిన సిఐ శ్రీలత పై చర్యలు తీసుకోవాలని భారతీయ నవజీవన్ పార్టీ జాతీయ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బండి శ్రీనివాస్ మాట్లాడుతూ సిఐ శ్రీలత కలెక్టరేట్ కార్యాలయం ముందు ఇటువంటి అమానుష ఘటనకు పాల్పడటం హేయమైన చర్య అని అన్నారు.గతంలో కరీంనగర్ రూరల్ తాసిల్దార్ కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్ గా పనిచేస్తున్న కడారి శ్రవణ్ కుమార్ ఆత్మహత్య కేసులో నిందితురాలిగా ఉన్న ఇన్స్పెక్టర్ శ్రీలత పై ఇప్పటివరకు శాఖా పరమైన చర్యలు తీసుకోకపోవడం కాక అరెస్టు చేయకపోవడం పోలీస్ శాఖ పై విమర్శలకు దారితీస్తుందన్నారు. చొప్పదండి పోలీస్ స్టేషన్లో సీఐ శ్రీలత మీద క్రైమ్ నెంబర్ 143/2025 సెక్షన్ 108 బిఎన్ఎస్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసిన పోలీసులు 63 రోజులు గడిచిన చర్య తీసుకోకపోగా కనీసం విధుల నుండి తప్పించకపోవడం పోలీసు శాఖపై ప్రజలకు వున్న నమ్మకాన్ని పోగొట్టిందన్నారు. ధర్నా కార్యక్రమాలలో పాల్గొన్న విద్యార్థిని ,విద్యార్థుల మీద చేయి చేసుకోవడమే కాకుండా అమానుషంగా ప్రవర్తిస్తూ ఒక మహిళా అని చూడకుండా ఒక విద్యార్థినినీ మోకాలితో తన్ని నెట్టి వేయడం జరిగిందని, వెంటనే ఆమె మీద శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకొని ఈ విషయమై సమగ్రమైన విచారణ చేసి విధుల నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు.

## యూరియా అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

**మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి**

మానకొండూర్, ప్రభాతవార్త:



ఎరువుల దుకాణం నిర్వాహకులు యూరియా బస్తాలను ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ ధరలకు విక్రయిస్తే ఎరువు ల షాప్ నిర్వాహకుల లైసెన్స్ రద్దు చేస్తామని మానకొండూరు వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు.శనివారం మండల పరిధిలోని పచ్చునూర్, అన్నారం గ్రామాల లోని ప్రవేట్ ఎరువుల దుకాణం లో యూరియా ఒక్క బస్తాకు రూ. 310, నుండి 320 రూపాయలకు విక్రయిస్తూ రైతులను అధికంగా దోపిడీకి గురి చేస్తున్నారని మండల రైతులు వ్యవసాయ శాఖ అధికారికి సమాచారం అందజేశారు. సమాచారం మేరకు వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి పచ్చు నూర్ లో గ్రామ బస్టాండ్ నుండి మానకొండూరు వైపుకు వెళ్లే రహదారి పక్కనే ఉన్న షాపును అధికారి తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఏవో శ్రీనివాస్ రెడ్డి ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. ప్రవేట్ ఫర్టిలైజర్ షాపులో ఎరువుల బస్తాలను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే యూరియా బస్తాను అందజేయాలని సూచించారు.యూరియా బస్తాలను మరొక్కసారి అధిక ధరలకు విక్రయించినట్లు తెలిస్తే తక్షణమే లైసెన్స్ రద్దుచేసి, ఎరువుల దుకాణాన్ని సిజ్ చేస్తామని షాప్ నిర్వాహకులకు ఏఓ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. మండలంలో ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే అధికారులకు సమాచారం అందించాలని అధికారి కోరారు.

## పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలి

**మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి**

చిగురుమామిడి, ప్రభాతవార్త :

సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 11నుంచి 17వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో జరుగుతున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా ఈనెల 15న సోమవారం చిగురుమామిడి మండలంలో జరగనున్న వారోత్సవాలను విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా చిగురుమామిడిలో లక్ష్మారెడ్డి శనివారం విలేకరుల తో మాట్లాడుతూ అమరవీరుల వర్ధంతి కార్యక్రమం,సాయుధ పోరాట వారోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఇందుర్తి ప్రాంతంలో పార్టీ కోసం ప్రజల కోసం ప్రాణాలర్పించిన గునుకుల జనార్దన్ రెడ్డి,ముస్కు రాజిరెడ్డి,కూన ముత్తయ్య లతో పాటు అనేకమంది అమరవీరుల వర్ధంతి కార్యక్రమం ఇందుర్తిలో జరుగుతుందని అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలు అంతా బైకు ర్యాలీ నిర్వహిస్తారని ఈ బైక్ ర్యాలీగా గాగిరెడ్డిపల్లి,సుందరగిరి,చిగురుమామిడి,రేకొండ,బొమ్మనపల్లి గ్రామాల మీదుగా వెళుతూ పార్టీ కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల స్మారక స్థూపాల వద్ద నివాళులర్పిస్థామన్నారు.మండలంలో జరిగే బైక్ ర్యాలీని,వర్ధంతి కార్యక్రమాలను విజయవంతం చేయుటకు పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని లక్ష్మారెడ్డి కోరారు.

## సంపత్ రెడ్డి ఔదార్యం

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ గ్రామానికి చెందిన రెడ్డి సంఘం అధ్యక్షుడు,కాంగ్రెస్ పార్టీ నాయకుడు దావు సంపత్ రెడ్డి ఔదార్యం చాటుకున్నాడు.ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా విద్యను మధ్యలో నిలిపివేసిన వారికి ప్రభుత్వం ఓపెన్ టెన్త్, ఇంటర్ చేయడానికి మహిళా సంఘాల ద్వారా అవకాశం కల్పిస్తుండగా..రామకృష్ణ కాలనీ గ్రామంలో పలువురు అభ్యర్థులకు పరీక్ష ఫీజు కట్టడానికి ఇబ్బందిగా ఉండడంతో ఆయన ముందుకు వచ్చి రూ.పదివేల ఆర్థిక సాయం అందజేసారు. శనివారం గ్రామంలో మహిళా సంఘం ప్రతినిధులు ఆవుల రాధ,వేల్పుల పద్మ,పుష్ప,జగదీశ్వరి లకు ఆయన అందజేశారు.ఈ సందర్భంగా సంపత్ రెడ్డిని పలువురు గ్రామస్తులు అభినందించారు.

## వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

తిమ్మాపూర్ ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ గ్రామంలో మాచర్ల సాయిగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గంగాభవాని వాటర్ ప్లాంట్ ను శనివారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంబించారు. కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న యువకులు

చిగురుమామిడి, ప్రభాతవార్త:



చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామం లోని ప్రణిధి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా గ్రామ యువకులు రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. శుక్రవారం నవాబుపేట గ్రామానికి చెందిన బోయినీ అజయ్ జన్మదిన సందర్భంగా రక్తందానం చేశారు. ఒక యువకుడు సాయిరాధ ఆసుపత్రిలో ప్రాణాపాయ పరిస్థితిలో చికిత్స పొందుతున్న రక్తం కావాలని వైద్యులు చెప్పడంతో సమాచారం తెలుసుకున్న బోయినీ అజయ్ స్వచ్ఛందంగా ఆసుపత్రికి వెళ్ళి రక్తదానం చేసి బాధితులకు ధైర్యం చెప్పాడు.ఈ సందర్భంగా ప్రణీది పౌండేషన్ సభ్యుడు బోయిని వంశీ కృష్ణ మాట్లాడుతూ రక్తదానం ప్రాణాలను కాపాడటానికి సహాయపడుతుందని, రక్తదానం ద్వారా యువత సమాజానికి రుణం తీర్చే వారవుతారని అన్నారు.ఇప్పటివరకు వివిధ వైద్య చికిత్సల నిమిత్తం రక్తదానం,ప్లేట్‌లెట్స్ ద్వారా ప్రణీది పౌండేషన్ సభ్యులు 150 మందికి వరకు రక్తదానం చేశారని తెలిపారు. ఆపదలో వైద్యం నిమిత్తం రక్తం ఎవరికైనా అవసరం ఉంటే ప్రణిధి ఫౌండేషన్ ముందుంటుందన్నారు.

# హుజూరాబాద్ లో సేవా పక్షం కార్యక్రమం

**హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట రెడ్డి ఆధ్వర్యంలో శనివారం హుజూరాబాద్ పట్టణంలో సేవా పక్షం - 2025 పై కార్యశాల జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 17 నుండి అక్టోబర్ 2 వరకు పక్షం రోజుల పాటు బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించే సేవా కార్యక్రమాలను బిజెపి కార్యకర్తలు విజయవంతం చేయాలని తెలిపారు. సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పుట్టిన రోజు మొదలుకొని అక్టోబర్ 2 గాంధీ జయంతి, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వరకు 15 రోజుల పాటు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సేవా పక్షం - 2025 లో భాగంగా సెప్టెంబర్ 17 రోజున నరేంద్ర మోడీ 75వ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తామని అన్నారు. విశ్వకర్మ జయంతి, పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిల సందర్భంగా అమ్మ పేరుతో ఒక మొక్క నాటే కార్యక్రమం ప్రతి బూత్ లో ప్రతి కార్యకర్త మొక్కలు నాటే కార్యక్రమాలను చేపడతామని అన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు ప్రధాన కుడలి, ఏదైనా దేవాలయాల్లో స్వయంగా కార్యకర్తలు శుభ్రపరిచే కార్యక్రమం చేయాలని కోరారు. అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా ఖాదీ వస్త్రాల ప్రచార కార్యక్రమాలు, మహాత్మ గాంధీ జయంతి, లాల్ బహుదూర్ శాస్త్రిల జయంతుల కార్యక్రమంలో భాగంగా జరుపుతామని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు బిజెపి అన్ని రకాలుగా సిద్ధంగా ఉందని, ఈ ఎన్నికల్లో బిజెపి విజయం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, సేవ పక్షం కన్వీనర్ గంగిశెట్టి ప్రభాకర్, ఎండి. అజార్, తిప్పబత్తిని రాజు, శ్రీనివాస్, రావుల వేణు, వి. చంద్రిక, రాజశేఖర్, వాసు, సంపత్, శశిధర్, వెంకటేష్, కొమురయ్య, రమేష్, పవన్ కుమార్, ఐలయ్య, వెంకటేశ్వర్లు, దేవేంద్ర, మాధవి, స్వర్ణలత, సందీప్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




# రూ. 89 లక్షలతో మార్కెట్ అభివృద్ధి పనులకు ప్రణాళిక

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు సహకారంతో మంజూరైన రూ. 89 లక్షల నిధులతో చేపట్టే మార్కెట్ పాలకవర్గ భవన నిర్మాణం,



పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనల కార్యక్రమాలపై మార్కెట్ యార్డులో చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి - రవీందర్ అధ్యక్షతన కార్యవర్గ సమావేశం జరిగింది. అనంతరం ఇటీవల రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ల ఫోరం డైరెక్టర్ గా నియమితులైన తౌటం ఝాన్సీ రాణి రవీందర్ ను పాలకవర్గ సభ్యులు, మార్కెట్ సిబ్బంది శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్, డైరెక్టర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోడేటి బిక్షపతి, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు గూడెపు మొగిలయ్య, పుల్ల శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### -- మార్కెట్ కమిటి చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్

**కమలాపూర్, ప్రభాత వార్త:**

చేనేత కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని మార్కెట్ కమిటి చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ అన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ కమలాపూర్ మండలంలో చేనేత పారిశ్రామిక సహకార సంఘం 75వ వార్షిక మహాసభలో పాల్గొని, ఈ దేశానికి రైతు, చేనేత కార్మికుడు రెండు కళ్ళలాంటివారని, దేశానికి రైతు ఎంత ముఖ్యమో చేనేత కార్మికుడు కూడా అంతే ముఖ్యమని తెలిపారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందిరమ్మ గృహాలలో, డబుల్ బెడ్ రూమ్ పంపిణీలో నిరుపేద చేనేత కార్మికులకు ప్రాధాన్యత కల్పిస్తామని, చేనేత కార్మికులకు ప్రభుత్వం నుండి రావలసిన ఏ సంక్షేమ ఫలాలనైనా అందించడానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో చేనేత, జౌళీ శాఖ ఏడియం, డిఓ మేనేజర్ సామల దామోదర్, తాటిపాముల రాములు చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




# సాదా బైనామాల క్రమబద్ధీకరణలో స్పష్టత కావాలి

### -- రైతులకు న్యాయం చేయాలని ప్రజా సంఘాల డిమాండ్

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కూడా పరిధిలోని రైతులకు సాదాబైనామా వర్తింపచేయాలని, జీవో నెంబర్ 106ను సవరించాలని ప్రజాసంఘాల జేఏసి జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ పేర్కొన్నారు. శనివారం కమలాపూర్ మండలంలోని గూనిపర్తి



గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ ఫీజు లేకుండా ఉచితంగా క్రమబద్ధీకరించాలని, గతంలో దరఖాస్తు చేసుకోని రైతులకు అవకాశం కల్పించాలని, అసైన్డ్ భూములకు పట్టాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. సాదా బైనామాలు, అన్ రిజిస్టర్డ్ డాక్యుమెంట్ల ద్వారా కొనుగోలు చేసిన పేదలతో పాటు చిన్న, సన్నకారు రైతులకు చెందిన భూములను క్రమబద్దీకరించడానికి భూ భారతి చట్టాన్ని అనుసరించి ప్రభుత్వం 106 జీవోను తీసుకురావడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. అయితే ఈ జీవోలో రకరకాల నిబంధనలు పొందపరిచి అర్హులైన రైతులకు అన్యాయం చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం తీసుకు వచ్చిన 106 జీవోను సవరించి రిజిస్ట్రేషన్ ఫీజు లేకుండా పూర్తి ఉచితంగా పేదల భూములను క్రమబద్ధీకరించాలని కోరారు. లేనిపక్షంలో రైతు సంఘాలు, ప్రజా సంఘాలు, దళిత సామాజిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఐలయ్య, సారయ్య, సామేలు, రవి, తేజేశ్వర్, మిరపటి రవీందర్, రాజేందర్, అంకూస్, సారయ్య, నాగరాజు, శాంత, కోమల, శైలజ, కవిత, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా హమాలీ సంఘ అధ్యక్షుడిగా వీణవంక మండల వాసి

**వీణవంక, ప్రభాత వార్త:**

జిల్లా హమాలీ యూనియన్ అధ్యక్షుడిగా వీణవంక మండలం ఎలబాక గ్రామానికి చెందిన హమాలీ కార్మికుడైన పిల్లి రవి యాదవ్ ను జిల్లా హమాలీ సంఘం శనివారం రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. అదే విధంగా వీణవంక మండలం నుండి కమిటి సభ్యులుగా గుంపుల సంపత్, తడిగొప్పుల రాజయ్య, పల్ల రవి, లక్ష్మణ్, సదయ్యలు ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా ముకుందలాల్ మిశ్ర భవన్ లో జిల్లా హమాలీ యూనియన్ 12వ మహసభలు జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా వంగురు రాములు ఆధ్వర్యంలో నూతన కమిటి ఎన్నుకోబడింది. ఈ సందర్భంగా పిల్లి రవి యాదవ్ మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హమాలీ శ్రమ నుండి కోట్లాది రూపాయలు లాభపడుతున్న హమాలీ కార్మికులకు ఎలాంటి



ప్రయోజనం లేకుండా చేస్తున్నాయని, కార్మికులకు సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలతో పాటు పిఎఫ్, ఈఎస్ఐ, బీమా సౌకర్యం కల్పించాలని, అంతేకాకుండా చనిపోయిన కార్మికుడికి ప్రభుత్వం 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, మండల తహశీల్దార్ ద్వారా గుర్తింపు కార్డు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

## హుజూరాబాద్ వార్త



# సింథటిక్ వాకర్ ట్రాక్ నిర్మాణం కోసం నిధుల మంజూరుకు ఎమ్మెల్సీ బల్మూరికి విజ్ఞప్తి..

### సీనియర్ కాంగ్రెస్ నేత కసుబోజుల

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పిజీ కళాశాల మైదానంలో పట్టణంలోని అన్ని వర్గాల ప్రజల కోసం కళాశాల మైదానంలో వాకర్స్ సౌకర్యార్థం కోసం " సింథటిక్ వాకర్ ట్రాక్ " నిర్మాణం కోసం నిధులు కేటాయించి నిర్మాణం చేపట్టాలని జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ




సీనియర్ నాయకులు, మాజీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న శనివారం హైద్రాబాద్‌లోని ఎమ్మెల్సీ, రాష్ట్ర టిపిసిసి ఉపాధ్యక్షులు బల్మూరి వెంకట్‌కు వినతి పత్రం సమర్పించారు. డిగ్రీ కళాశాల మైదానంలో వాకర్స్ నడవడానికి అనువుగా లేదని, చాలా కాలంగా వాకర్స్ ఇబ్బందులు పడుతున్నారని, ప్రతి రోజు ఉదయం, సాయంత్రం అన్ని వర్గాల ప్రజలు, విద్యార్థులు, మహిళలు, ఉద్యోగ విరమణ పొందిన వృద్దులు, ప్రభుత్వ ఉద్యోగులు ఈ మైదానంలో ఉదయం 4గంటల నుండి 10 గంటల వరకు సాయంత్రం 4గంటల నుండి 8గంటల వరకు వాకర్స్ జిబ జిబ అంటూ ఈ మైదానంలోనే సమయం గడుపుతారన్నారు. ఈ ప్రభుత్వ కళాశాల మైదానంలో పోలీస్, మిలట్రీ ఉద్యోగ అవకాశాల కోసం యువతి, యువకులు శిక్షణ పొందుతారని ప్రతి వ్యక్తి ఆరోగ్య రిత్యా ఉదయం సాయంత్రం నడక జీవితంలో ఒక భాగం అయిందని, మైదానం అనువుగా లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారని, ఈ మైదానం సుమారు 800 మీటర్ల వరకు ఉంటుందని పట్టణ ప్రజల కోసం ఈ సింథటిక్ వాకర్ ట్రాక్ నిర్మాణం చేపట్టాలని వెంకన్న వినతి పత్రంలో పేర్కొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల నియోజకవర్గానికి చెందిన 10 మంది లబ్ధిదారులకు జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 3 లక్షల 90 వేల రూపాయల విలువగల సీఎం సహాయనిది చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్



## ఓదెలలో ఎమ్మెల్యే విజయ రమణారావుకు పాలాభిషేకం

ఓదెల ,ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మూల ప్రేమ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో కార్యకర్తలు నాయకులతో ర్యాలీ తీసి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా వారు బాణసంచ పేల్చి పాలాభిషేకం చేసి స్వీట్లు పంచారు ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకులు హామీలు ఇచ్చి హామీలను మరిచారని ఒక ఎన్నికల రాజకీయమే కాదు మడమతిపని నాయకునిగా ఇచ్చిన హామీలను ఓదెల మండల కేంద్రంలో ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న కలను ఎస్బిఐ బ్యాంకు అదే విధంగా కోర్టు మంజూరు చేశాడని అదేవిధంగా ఓదెల మల్లన్న గుడి వద్ద ఫోర్ వే లైన్ వేసి సెంట్రింగ్ లైట్స్ వేసి ఆలయానికి నూతన కమిటీ ఆధ్వర్యంలో 15 నుండి 20 కోట్ల వరకు నిధులు తీసుకువచ్చి ఎన్నడూ చూడని విధంగా ఆలయానికి అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని అన్నారు అలాగే యూరియా విషయానికి వస్తే యూరియా ఇచ్చే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని ముక్తకంఠంగా చెప్పారు ఇది ప్రజలు రైతులు అందరూ గమనించాలని ఆంధ్రప్రదేశ్లో ఉమ్మడి కూటమి పరిపాలిస్తుంది అదేవిధంగా మహారాష్ట్ర కర్ణాటకలో బిజెపి ప్రభుత్వాలు పరిపాలిస్తున్నాయి అదేవిధంగా మరిన్ని రాష్ట్రాలలో ఇదే పరిస్థితి కొనసాగుతుంది కావున ప్రజలు అర్థం చేసుకొని విజయ రమణారావు చేసిన పనులను మరవద్దని ప్రజలు ఎప్పటికీ విజ్ఞన్న వెంబడి ఉండాలని వారన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చీకట్ల మొండయ్య మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మాజీ ఎంపిటిసిలు బోడకుంట చిన్నస్వామి బోడకుంట శంకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ కానుగంటి ఎర్ర శంకరయ్య తీర్థాల వీరయ్య చింతం కుమారస్వామి రావల్లి రాజయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల యూత్ నాయకులు సిరి శెట్టి రాహుల్ గౌడ్ మార్క సతీష్ గౌడ్ మీనూగు సంతోష్ కొండ్ర లక్ష్మణ్ మాటల కుమార్ రేగుల సదానందం రాచర్ల ఓదెలు రాచర్ల రమేష్ వంగ శ్రీనివాస్ బండారి కుమార్ నరేష్ మండల నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హామీలను మరిచిన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు

టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణిలో గుర్తింపు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు ఏఐటియుసి, ఐఎన్టియుసి మరిచాయని టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ అన్నారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని వకీలుపల్లి గనిలో శనివారం ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో కార్మికులను మభ్య పెట్టడానికి ఏఐటియుసి, ఐఎన్టియుసి అడ్డగోలుగా హామీ ఇచ్చి, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలుగా గెలిచి ఇరవై ఒక్క నెలలు గడుస్తున్న, గుర్తింపు పత్రం పొందిన సంవత్సరం గడిచిపోయిన ఒక్క హామీని కూడా అమలు చేయలేదని, ఉన్న హక్కులను కూడా పరిరక్షించే పరిస్థితిలో లేరని విమర్శించారు. సింగరేణి కార్మికుల పక్షాన టిబిజికెఎస్ మాత్రమే ఎప్పటికప్పుడు ప్రశ్నించే గొంతుకై ఉంటుందని అన్నారు. పిట్ కార్యదర్శి వెంకటేశం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో నాయకులు హరిప్రసాద్, రవితేజ, కాసిం, వెంకటస్వామి, సురేందర్, రాజారాం, రాములు రాజు, శ్రీనివాస్, రామ్ చరణ్, రంజిత్, రమేష్, వినోద్, నగేష్, గంగాధర్, అజయ్, విష్ణు వర్ధన్, సంపత్, బిక్షపతి తదితరులున్నారు.

## సొంతింటి కోసమే సింగరేణి కార్మికులు మొగ్గు

ఎస్‌సిఇయు ఆర్జీ 2 సెక్రటరీ కుంట ప్రవీణ్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి కార్మికులకు సొంతిల్లు కావాలా.. క్వార్టర్ కావాలా అనే అంశంపై ఈ నెల 11, 12న ఆర్జీ 2 ఏరియాలో సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ద్వారా బ్యాలెట్ ఓటింగ్‌తో అభిప్రాయాలను సేకరించినట్లు యూనియన్ ఏరియా సెక్రటరీ కుంట ప్రవీణ్ తెలిపారు. శనివారం బ్యాలెట్‌లో వచ్చిన ఓట్లను లెక్కించి, అందులో వచ్చిన కార్మికుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఆర్జీ 2 ఏరియాలో మొత్తం 2262 ఓట్లు పోలింగ్ కాగా, 2212 మంది కార్మికులు సొంతిల్లు కావాలని తమ అభిప్రాయాన్ని బ్యాలెట్ ద్వారా తెలియజేశారని, కేవలం 38 మంది మాత్రమే కంపెనీ క్వార్టర్‌కు మొగ్గు చూపగా, 12 ఓట్లు చెల్లనివిగా నమోదయ్యాయని తెలిపారు.సొంతింటి కలే బ్యాలెట్ గళంగా వినిపించిందన్నారు. ఓటింగ్‌లో పాల్గొని అభిప్రాయాలను తెలియజేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణి కార్మికులు సొంతింటి అమలునే కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఏరియా అధ్యక్షులు బానోత్ వినయ్, ఉపాధ్యక్షులు వెంకన్న, ఆర్జీ 3 అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి, చీఫ్ ఆర్గనైజర్ సెక్రెటరీ సంపత్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ రాంప్రసాద్, భూమయ్య, వాలంటీర్లుగా అరకల సంపత్, లక్ష్మారెడ్డి, శ్రీధర్, బాలకృష్ణ, సారంగపాణి, శ్రావణ్ తదితరులున్నారు.

## కబ్జాకు గురైన కోట్ల విలువజేసే సింగరేణి భూమి చర్యలు తీసుకోవాలని తహశీల్దార్‌కు బిజెపి నాయకుల వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:

కోట్ల విలువజేసే సింగరేణి కబ్జాకు గురైందని, ఆ భూమిని కాపాడాలని బిజెపి నాయకులు విజ్ఞప్తి చేశారు. రామగుండం తహశీల్దార్ శ్రీపాద ఈశ్వర్‌కు బిజెపి నాయకులు శనివారం వినతి సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోదావరిఖని మార్కండేయ కాలనీ నడి బొడ్డున పోచమ్మ మైదానం లాగా కోట్లు విలువ చేసే భూమి కబ్జాకు గురైన పట్టించుకునే నాథుడు కరువయ్యాడని తెలిపారు. మరో పోచమ్మ మైదానం లాగా 677 సర్వే నెంబర్‌లో గల కోట్లు విలువ చేసే కార్పొరేషన్ ఆఫీస్, గవర్నమెంట్ ఆసుపత్రి రోడ్డును ఆనుకొని ఉన్న సింగరేణి భూమిని కబ్జాదారులు దొంగ రిజిస్ట్రేషన్స్ చేసుకొని కబ్జా చేశారని అన్నారు. అప్పటి సింగరేణి అధికారులు, రెవెన్యూ అధికారుల చేతివాటం వలన దొంగ రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు పట్టించుకోని వాస్తవాలు బయటకు తీసి కోట్ల విలువ చేసే సింగరేణి భూమిని కాపాడాలని,



కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనికి తహశీల్దార్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పిడుగు కృష్ణ, బిజెపి ఓబిసి మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జక్కుల నరహరి, బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ మామిడి వీరేశం, అడ్డగుంటపల్లి మండల మాజీ ప్రధాన కార్యదర్శి బుంగ మహేష్, ఓబీసీ మోర్చా జిల్లా మాజీ కార్యదర్శి అందె రాజ్ కుమార్, బిజెపి నాయకులు తోట రవి తదితరులున్నారు .

## ఘనంగా గాజుల వేడుక

పాల్గొన్న మనాలీఠాకూర్

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం కార్పొరేషన్ 7వ డివిజన్ గంగానగర్‌లో గాజుల వేడుకను మహిళలు ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే సతీమణి మనాలీఠాకూర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.మహిళలతో కలిసి వేడుకలను సంతోషంగా జరుపుకున్నారు. మహిళల ఐక్యత, సాంప్రదాయాల



పట్ల ఉన్న నిబద్ధతను అభినందించారు.మహిళల అభ్యున్నతి కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.గంగానగర్ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు,ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమపథకాలను మహిళలకువివరించారు.అనంతరం మనాలీఠాకూర్‌ను మహిళలు ఘనంగా సన్మానించారు.

# పెద్దపల్లి వార్త

## సమస్యలపై దక్షిణ మధ్య రైల్వే జీఎంకు వినతి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



సమస్యలపై దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్‌కు బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి వినతి పత్రాన్ని అందజేశారు. రామగుండం రైల్వే స్టేషన్‌లో అభివృద్ధి పరిశీలనలో భాగంగా శనివారం వచ్చిన దక్షిణ మధ్య రైల్వే జీఎంను ఆమె కలిశారు.ఈ సందర్భంగా పలు సమస్యలపై వినతి అందజేసి వివరించారు.కుందనపల్లి ఎల్‌సి గేట్ 49 వద్ద, అదేవిధంగా కన్నాల,పెద్దంపేట గ్రామాల వద్ద ఓవర్ బ్రిడ్జీ నిర్మాణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా నవజీవన్ ఎక్స్‌ప్రెస్, రైజపూర్ ఎక్స్‌ప్రెస్ రామగుండం రైల్వే స్టేషన్‌లో ఆగేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. వీటికి జీఎం సానుకూలంగా స్పందించి, త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని సంధ్యారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేణికుంట నరేందర్, చిలువేరి కుమార్, సింగారం శ్రీకాంత్, ప్రశాంత్, కరుణాకర్, సంతోష్ తదితరులున్నారు.

## గాయత్రి విద్యానికేతన్‌లో వైభవోపేతంగా వైష్ణవానం శ్రీ కృష్ణ జయంతి వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:




పెద్దపల్లిలోని గాయత్రి విద్యానికేతన్‌లో వైష్ణవానం శ్రీ కృష్ణ జయంతి వేడుకలు శనివారం వైభవోపేతంగా జరిగాయి.గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ ఈ సందర్భంగా కొబ్బరికాయ సమర్పించి, శ్రీ కృష్ణుని పూజించి వేడుకలను ప్రారంభించారు.ప్రీప్రైమరీ, ప్రైమరీ చిన్నారులు కృష్ణుడు,రాధ, గోపికల వేషధారణల్లో అందరినీ ఆకట్టుకున్నారు. ఉట్టి కొట్టే కార్యక్రమం ఉత్సాహ భరితంగా కొనసాగింది. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అబ్బురపరిచాయి.కరస్పాండెంట్ అల్లెంకి రజనీ దేవి మాట్లాడుతూ శ్రీకృష్ణుడి బోధనలు నేటి సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. సత్యం,ధర్మం,ప్రేమ, భక్తి వంటి విలువలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని అన్నారు. పండుగలు మన సంస్కృతిని,సంప్రదాయాలను పిల్లలకు పరిచయం చేస్తాయని, వాటి ద్వారా మానవతా విలువలు పెంపొందుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయబృందం,విద్యార్థిని విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సమస్యలపై సౌత్ సెంట్రల్ రైల్వే జీఎంకు వినతి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి రైల్వేస్టేషన్‌లో సమస్యలపై సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవకు,డిఆర్ఎం రాధాకృష్ణకు డిఆర్‌యుసిసి రైల్వే కమిటీ మెంబర్ ఎన్‌డి.తివారీ వినతి పత్రాన్ని అందజేశారు. పెద్దపల్లి రైల్వే స్టేషన్ సందర్శనకు శనివారం వచ్చిన వారిని డిఆర్‌యుసిసి రైల్వే కమిటీ మెంబర్ ఎన్‌డి.తివారీ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానించారు. రైల్వే స్టేషన్‌లోని వివిధ సమస్యల గురించి, సూపర్ ఫాస్ట్ ట్రైన్స్ హాల్టింగ్‌లపై వినతి పత్రాన్ని సమర్పించారు. పెద్దపల్లిలో తెలంగాణ ఎక్స్‌ప్రెస్ నిలుపుదలకు అతి త్వరలోనే ఉత్తర్వులు ఇస్తామని తెలిపారని చెప్పారు. ఆయన వెంట విష్ణు ప్రకాష్ మలానీ, దీప్ రామ్, పూరారం, పన్నా లాల్, రైనెన్ సింగ్ ఉన్నారు .

## సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన



చొప్పదండి ప్రభాతవార్త,


మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ఆవరణలో సమగ్ర శిక్ష ఉద్యోగులు ఖిసీఎం మాట ఇచ్చిన రోజుఖి సందర్భంగా నల్ల బ్యాడ్జీలు ధరించి శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖిసమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలనిఖి , ఖిసీఎం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలనిఖి పలు నినాదాలు చేశారు. . 2023 సెప్టెంబర్ 13న హనుమకొండలోని ఏకశిలా పార్కు వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగుల ధర్నా శిబిరానికి వచ్చిన సీఎం, నాటి పీసీసీ అధ్యక్ష హోదాలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సమస్యలు పరిష్కరించి, రెగ్యులర్ చేస్తానని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో పర్మనెంట్ చేస్తానని చెప్పి రెండు సంవత్సరాలు గడుస్తున్నసమగ్ర శిక్ష ఉద్యోగులను పట్టించుకోకపోవడం బాధాకరం అన్నారు. విద్యాశాఖ బలోపేతానికి క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సేవలను సీఎం గుర్తించి ఇచ్చిన హామీలు అమలు చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు. ఉద్యోగ భద్రతా, ప్రమాద బీమా, హెల్త్ కార్డ్స్, మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో సమగ్ర శిక్ష కరీంనగర్ జిల్లా డేటా ఎంట్రీ ఆపరేటర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి బియ్యంకార్ శ్రీకాంత్, సి ఆర్ పి వీరేశం, ఐ ఈ ఆర్ పి లు పెద్ది శ్రీనివాస్, డి. పద్మ, కేజీబీవీ పిఈటి ఎన్. స్వప్న, కళా విద్యా ఉపాధ్యాయులు చేపూరి. గోపాల్, బి. కిషన్, కె చంద్రశేఖర్, మెసెంజర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి

### ఆసరా పెన్షన్లు పెంపుపై వివక్ష చూపుతున్న రాష్ట్ర ప్రభుత్వం

### వికలాంగుల జిల్లా అధ్యక్షులు వెల్మ బాపురెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త,** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చి ఆదుకోవాలని వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు వెల్మ బాబు రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ఎన్నికల హామీలు వికలాంగులకు మేము అధికారాన్ని వచ్చిన తక్షణమే వికలాంగులకు ఆసరా పెన్షన్ 4000 రూపాయల నుండి 6000 రూపాయలకు పెంచుతానని వితంతు వృద్ధాప్య గీత నేత బీడీ కార్మికుల ఇతర ఆసరా పెన్షన్లనుకు 2000 రూపాయల నుండి 4000 రూపాయలు వరకు పెంచుతామని 2023డిసెంబర్ 9 నారాష్ట్రంలో ఉన్నటువంటి 40 లక్షల మందికి ఆసరా పెన్షన్ పెంచి న్యాయం చేస్తానని ఇంతవరకు పెంచకుండా వివక్ష చూపుతున్న రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆసరా పెన్షన్ పెంచి న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పింఛన్లను పెంచకుంటే రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయల ముందు ఆసరా పెన్షన్ దారులందరూ ధర్నాలు చేస్తామని హెచ్చరించారు అధికారాన్ని కచ్చి ఇరవై



రెండు నెలలు పూర్తి అయిన కొత్త ఆసరా పెన్షన్ మంజూరు చేయడంలో పూర్తిగా విఫలమైందని హెచ్చరించారు ఈనెల 15 నజిల్లాలోని అన్ని మండలం తాసిల్దార్ కార్యాలయల ముందు ఆసరా పెన్షన్ దారుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేస్తాము అని తెలిపారు నిరసన కార్యక్రమానికి ప్రజా సంఘ నాయకులు మహిళా సంఘం మహిళలు ఆసరా పెన్షన్ దారులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని కోరారు

## తహసీల్దార్ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయాలి

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

గత 22 నెలలుగా పెన్షన్ల పెంపు కోసం ఎదురు చూస్తున్న వికలాంగులు, వృద్ధులు, వితంతువులు ఇతర పెన్షన్ దారులకు మొండి చెయ్యి చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ములుగు జిల్లా ఇంచార్జ్ చాతాళ్ళ రమేష్ అన్నారు. మండల కేంద్రంలోని ఇంటింటా ప్రచారంలో భాగంగా వారు మాట్లాడుతూ.. 2023 ఎన్నికల సందర్భంగా పెన్షన్ దారుల ఓట్లను దండుకోవాలనే ఉద్దేశంతో రేవంత్ రెడ్డి తాము అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే వికలాంగులకు రూ.6000, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలతో పాటు ఇతర పెన్షన్ దారుల పెన్షన్ రూ.4000 పెంచుతామని హామీ ఇచ్చారని, రేవంత్ రెడ్డిని నమ్మి ఓట్లేసిన పెన్షన్ దారులను ముఖ్యమంత్రి పదవిలో కూర్చున్న తరువాత దారుణంగా మోసం చేశారని విమర్శించారు. ఇప్పటికీ 22 నెలలు గడిచినా ఒక్క రూపాయి పెన్షన్ కూడా పెంచడం లేదని, భూస్వాములకు రైతుబంధు, రైతు రుణమాఫీ చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం అత్యంత పేదలు, ఏ ఆధారం లేని వారైనా వికలాంగులు, వృద్ధులు, వితంతువుల పెన్షన్ ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేని అసమర్థ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి నిలిచారని, ఇప్పటికే మంద కృష్ణ మాదిగ పలుసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన కూడా చలనం లేదని, అందుకే ఇక ప్రత్యక్ష పోరాటంలోకి పెన్షన్ దారులు వచ్చారని అన్నారు. అనంతరం ఎంఎస్పి ములుగు జిల్లా కార్యదర్శి,



మండల ఇంచార్జ్ కాడపాక శ్యామ్ మాట్లాడుతూ.. ఈ సందర్భంగా నిరసనగా ఈ నెల 15వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో తహసీల్దార్ కార్యాలయాల ముట్టడి చేపడతామని, అలాగే ఈ నెల 20న అన్ని గ్రామపంచాయితీల వద్ద మహాదీక్షలు చేపడతామని పిలుపునిచ్చారు. ఈ కార్యాచరణను పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని, తక్షణమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెన్షన్లు పెంచాలని, అలాగే నూతన పెన్షన్ మంజూరు చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## జంపన్నవాగును గాలికి వదిలే సినట్టేనా,,?

### భక్తులకు వాగువద్ద భద్రతచర్య లేవి,,?

**మేడారం ప్రభాతవార్త 13** జంపన్నవాగును అధికారులు గాలికి వదిలేసినట్టేనా? అని పలుగ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మేడారం మహజాతర సమీపిస్తుంది. భక్తులు ముందస్తుగా దేవతలను దర్శించుకునేందుకు వస్తున్నారు. జంపన్నవాగులో స్నానాలుచేసెందుకు వాగులో దిగుతున్నారు వాగులోవరద పెరగడంతో మునిగి గల్లంతు అవుతున్నారు. వారంకిందట జనగాంకు చెందిన యవకులు స్నానాలకు దిగారు ఇందులో కానుగంటి ముకేష్ అనెయువకుడు దుర్మరణం చెందిన విషయం విదితమె. జంపన్నవాగు వద్దప్రమాద సూచిక బోర్డులు, ఏర్పాటు చేస్తామని ఎం,, ఐ అధికారులు, అటుపోలీసు అధికారులు అన్నారు. కాని 20 రోజులు దాటుతుంది ఇప్పటికి భక్తులకు వాగువద్ద భద్రతా చర్యలు చేపట్టిన దాఖలాలు లేకపోలేదంటున్నారు. రెండురోజులుగా భారీవర్షాలు కురుస్తున్నాయి. వాగుప్రవాహం పెరిగింది గజ ఈతగాళ్లు కూడ జాడలేరని మేడారం వచ్చిన భక్తులు వాగువద్దకు స్నానాలకు వచ్చినవాళ్లు తెలిపారు. మళ్లీ ఎవరైనా వాగులో మునిగి గల్లంతు అయితెనె అధికారులు మేల్కొనె విధంగా అన్నట్లుందనె ఆరోపనలు వస్తున్నాయి. భక్తులు వాగులోకి దిగకుండా రెండువైపుల నల్లాలను ఎక్కువగా ఏర్పాటు చేస్తెబాగుంటుందని అంటున్నారు. లేకపోతె భక్తులు వాగులోకి దిగకుండా జాలి ఏర్పాటు చేస్తెరక్షణగా ఉంటుంది. భక్తులు వందలల్లోవస్తున్నారు. ఆదివారం సెలవుదినం కావడంతో వేలసంఖ్యలో మేడారానికి వస్తున్నారు. జాతరంతా భక్తులతో కిటకిటలాడుతుంది. మళ్లీజిల్లాకలెక్టర్ దృష్టిపెడితె తప్ప నీటిపారుదల అధికారులు గాని పోలీసు అధికారులు గానిభక్పులకు భద్రతా చర్యలు చేపట్టకుండా జంపన్నవాగును గాలికివదిలేసినట్లుందంటున్నారు.

# చొప్పదండి వార్త

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మండలం లంబాడి పల్లి గ్రామంలో ఇటిక్యాల రాజన్న తక్కలపల్లి గ్రామంలో బండారి లక్ష్మయ్య గౌడ్ భూసరపు పోచమల్లు బండారి శంకరయ్య లు ఇటీవల వివిధ కారణాల చేత మరణించగా, వారి కుటుంబ సభ్యులను శనివారం చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ పరామర్శించారు,, ఆయన వెంట మాజీ జెడ్పిటిసి సభ్యు లు రామ్ మోహన్ రావు, మండల బి.ఆర్.ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, తక్కలపల్లి మాజీ సర్పంచ్ కుమారస్వామి, నాయకులు మంద మహేష్, పులి సుధాకర్ ,వుత్తం గంగాధర్ లంబాడి పెల్లి బి ఆర్ ఎస్ నాయకులు మిల్కురి మల్లారెడ్డి, మామిడి గంగయ్య, అజయ్, దొంతర వేణి శేఖర్ ,మిట్టపల్లి దశరథం ,అరుణ్, పోచంపల్లి రాయమల్లు, అర్జున్ పాల్గొన్నారు

## ఘనంగా బొడ్డెమ్మ సంబరాలు

చొప్పదండి ప్రభాత వార్త,



చొప్పదండి పట్టణంలో బొడ్డెమ్మ సంబరాలను పలువురు మహిళలు ఘనంగా జరుపుకున్నారు తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగకు ఒక ప్రత్యేక విశిష్టత ఉండడంతో పాటు ప్రపంచంలోనే ఈ పండుగకు గుర్తింపు ఉంది ఈ నేపథ్యంలో బొడ్డెమ్మ సంబరాలను పలువురు మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి బొడ్డెమ్మను బతుకమ్మపై అమర్చి ఆటపాటలతో బొడ్డెమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు

## షిర్డీసాయి సన్నిదిలో చొప్పదండి, షిర్డీసాయి భజనమండలి సేవలు

చొప్పదండి ప్రభాతవార్త,

మహారాష్ట్ర లోని షిర్డీ ప్రధాన సాయి సంస్థాన్ ట్రస్టు ఆహ్వాన తో సాయి



షిర్డీసాయి భజనమండలిల ఆద్వర్యంలో సాయి సన్నీదిలో ప్రత్యేక కార్యక్రమాలు భజన, పల్లకీసేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం చొప్పదండి కరీంనగర్ నుండి షిర్డిసాయి భజనమండలి సభ్యులు సాయి మహిళా సేవా సమితి సభ్యులు తరలి వచ్చారు. దండె లింగన్న, లావణ్య దూస రాము, లావణ్య, నలుమాచు చంద్రశేఖర్, పిట్టల రఘు, దండె క్రిష్ణ, జమున, పిట్టల లచ్చన్న, పద్మావతి, మంచికట్ల మల్లేశం, స్వతంత్ర భారతి, కొత్తపెల్లి శ్రీనివాస్, మంజుల , దూస లక్ష్మినర్సయ్య, శారద రమేష్, అరుణ, బ్రాహ్మణపెల్లి నాగరాజు, లత, సిరిపురం భూమయ్య, భారతి మంద అంజయ్య, విజయలక్ష్మి చింతల రవి, వెంగళ భూమయ్య, భారతి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై గ్రామస్తులకు అవగాహన

**ఎస్సై ప్రశాంత్ రెడ్డి**

ప్రభాతవార్త కోనరావుపేట:

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోనరావుపేట ఎస్ ఐ ప్రశాంత్ రెడ్డి అన్నారు. కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో సైబర్ నేరాలపై ప్రజలకు ఆదివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడు తూ... సెల్ ఫోన్ వల్ల ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో అన్నీ అనర్థాలు కూడా ఉన్నాయని, సెల్ ఫోన్ వినియోగం పట్ల ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా బ్యాంక్ ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీ వివరాలు అడిగితే చెప్పవద్దన్నారు. ఆశ చూపిస్తే వాటికి ఆకర్షితులై సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేయాలని సూచించారు. గ్రామాల్లో గంజాయి సాగుకుపాల్పడినా, రవాణా చేసినా మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమవుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమిష్టిగా కృషి చేయాలన్నారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనమవుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్కు అలవాటుపడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. డ్రగ్స్ సరఫరా చేసేవారి ఆట కట్టించడానికి పోలీస్ సిబ్బంది సిద్ధంగాఉన్నామని వారు తెలిపారు. యువత ఎక్కువ మంది మత్తుపానీయాలకు, మత్తు పదార్థాలకు బానిసలై రహదారి ప్రమాదాల్లో ప్రాణాలువదులుకుంటున్నారని, కుటుంబం ఆర్థిక పరిస్థితి బాగుండాలంటే యువతే కీలకమని, అటువంటి యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగంలో స్థిరపడాలని సూచించారు. చదువుకోవాల్సి న వయసులో బెట్టింగ్లు కాస్తూ వేల నుంచి లక్షల రూపాయలను పోగొట్టుకుంటున్నారన్నారు. ఈ వ్యసనం వదలలేక అప్పులు చేస్తున్నారన్నారు. రుణయాప్ ఆశ్రయిస్తున్నారు. అప్పులు తిరిగి చెల్లించలేక ఆ ఒత్తిడిలో చదువులను గాలికి వదులుతున్నారు. అప్పుల ఒత్తిడి ఇంకా ఎక్కువైతే ఆత్మహత్యలకు సైతం పాల్పడుతున్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు



## భక్తుల భద్రతకు పటిష్ట చర్యలు

**- ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు**

**- జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ దేవాలయం భీమేశ్వరాలయానికి వచ్చే భక్తుల భద్రతకు ప్రత్యేక దృష్టి సారిస్తూ పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సి న జాగ్రత్తలపై క్షేత్ర స్థాయిలో జిల్లా ఎస్పీ శనివారం అధికారులతో కలిసి పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎక్కడా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అన్నారు. వాహనాలకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో క్యూలైన్స్, వీఐపీ దర్శనం, కోడె మొక్కుల దర్శనం, వీఐపీ రోడ్డు, పార్కింగ్ స్థలాలు, భక్తుల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించి, భక్తుల రాకపోకలు సాఫీగా జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎస్పీ వెంట పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఆర్ఎస్ఐ రాజు, ఈఈ రాజేష్, డిఈ మైపాల్ రెడ్డి, ఏఈఓ శ్రావణ్ కుమార్, ఏఈ నాగరాజు, ఆలయ ఇన్స్పెక్టర్స్ రాజేశ్వర్, పోలీసు సిబ్బంది ఉన్నారు



వేములవాడ వార్త

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

ప్రభాత వార్త కోనరావుపేట:



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు గెలిపించేందుకు కృషి చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు మిరియాల బాలాజీ అన్నారు కోనరావుపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సేవా పక్షం కార్యక్రమాన్ని శనివారంనిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ సేవా కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాలలో ప్రజలకు అనునిత్యం సేవలు అందించాలని కోరారు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో జరిపించాలని కోరారు సెప్టెంబర్ 17న నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని వేములవాడ పట్టణంలో నిర్వహించే రక్తదాన కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు . ఈ సందర్భంగా బిజెపి నాయకులు పల్లం అన్నపూర్ణ జయ శ్రీ సురేష్ గౌడ్ మధు శ్రీనివాస్ తిరుపతి అనిల్ సుధాకర్ పరుశురాం జలంధర్ వెంకటి మోహన్ జితేందర్ రెడ్డి రవి నాగరాజు కిషన్ కృష్ణస్వామి రమేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల పడి కాపులు



ప్రభాతవార్త కోనరావుపేట:

యూరియా కోసం రైతులు పడి కాపులు కాస్తున్నారు. అయినా రైతులకు యూరియా బస్తాలు దొరకకపోవడంతో కొంతమంది రైతులు వెను తిరుగుతున్నారు. కోనరావుపేట మండలంలోని మరిమడ్ల సింగిల్ విండో గోదాంలో యూరియా బస్తాలు పంపిణీ చేస్తున్నారని తెలుసుకొని రైతులు బారులు దిగారు. అయినప్పటికీ ఒక్కో రైతుకు ఒకే ఒక్క యూరియా బస్తా ఇస్తున్నారని అది కూడా ఉదయం నుండి సాయంత్రం వరకు వేచి ఉండాల్సి వస్తుందని అన్నారు. అధికారులు స్పందించి యూరియా కొరత తీర్చాలని రైతుల కోరుతున్నారు.

## చందుర్తిలో బిజెపి కార్యకర్తల సమావేశం

చందుర్తి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రంలో బిజెపి పార్టీ కార్యకర్తల సమావేశం శనివారం పార్టీ మండల అధ్యక్షులు మొకిలే విజేందర్ ఆధ్వర్యంలో జరిగింది, సెప్టెంబర్ 17 న ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం, తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని జరిగే కార్యక్రమాలపై చర్చించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ హాజరయ్యారు, బిజెపి పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు, అలాగే మండలంలో పార్టీ బలోపేతంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మార్త సత్తయ్య, పొంచెట్టి రాకేష్,మర్రి మల్లేశం, గంగరాజు, లోకోజి సతీష్, గడిగొప్పుల జీవన్,చిలుమల హనుమయ్య చారి, చింతకుంట గంగాధర్, ఎగుమంటి శ్రీనివాస్ రెడ్డి,తిరుమల్ రెడ్డి, రాజశేఖర్, చింతకుంట సాగర్, బోరుగాయ తిరుపతి, గోస్కుల కమలాకర్, చిర్రం తిరు పతి, ఎల్లాల తిరుపతిరెడ్డి, పాటి సుధాకర్, దుర్శెట్టి రాజు, కోటయ్య, పకిడే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### వెంకంపాహడ్ యువతికి ఆల్ఇండియా తొమ్మిదవ ర్యాంకు

మరిపెడ,సెప్టెంబర్13,ప్రభాతవార్త:

మరిపెడ మండలం వెంకంపాహడ్ గ్రామానికి చెందిన తప్పెట్ల నాగేష్-స్వర్ణ చిన్న కుమార్తె తప్పెట్ల ప్రగతి ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్లో ఫలితాల్లో కీటకశాస్త్రం, నెమటాలజీ సబ్జెక్టులలో ఆల్ఇండియా తొమ్మిదవ ర్యాంకు సాధించింది.

## రాజన్నను దర్శించుకున్న సినీ నటుడు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానంను సినీ నటుడు సత్యం రాజేష్ శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి దర్శనం అనంతరం అర్చకులు వారిని ఆశీర్వదించి, లడ్డూ ప్రసాదం అందజేశారు.

## బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరిక

ప్రభాతవార్త కోనరావుపేట:



కోనరావుపేట మండలం పలువురు బిఆర్ఎస్ నాయకులు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కండువా కాపీ పార్టీలోకి ఆహ్వానించారు. కోనరావుపేట మాజీ ఎంపీపీ మాజీ ఫాక్స్ చైర్మన్ అబ్బసాని శంకర్ గౌడ్ మరిమడ్ల తాజా మాజీ సర్పంచ్ మట్ల అశోక్, ఫాక్స్ డైరెక్టర్ ఐప్ప రాములు మాజీ వార్డు సభ్యులు శంకరరావు బొడ్డు కిషన్ తో పాటు సుమారు 20 మంది టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు బాగున్నా యని అన్నారు తమకు సరైన గుర్తింపు లేదని అన్నారు బీసీ బిడ్డ ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ నియోజకవర్గ అభివృద్ధి కోసం చేస్తున్న కృషినీ చూసి పార్టీలో చేరామని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కోనరావు పేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లయ్య జిల్లా నాయకులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా గంగుల ఎల్లయ్య వెంగలి వెంకన్న తదితరులు ఉన్నారు.

## నేటి కోడెల పంపిణీ రద్దు

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ పరిధిలోని తిప్పాపూర్ గోశాలలో ఆదివారం కోడెల పంపిణీ కార్యక్రమాన్ని అనివార్య కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు జిల్లా పశు సంవర్ధక శాఖ అధికార రవీందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజన్న కోడెల కోసం దరఖాస్తు చేసుకున్న రైతులందరూ గమనించాలని సూచించారు. కోడెల పంపిణీ మళ్లీ తదుపరి తేదీ ఎప్పుడు పంపిణీ చేస్తామనే విషయం ప్రకటిస్తామని పేర్కొన్నారు.

మంథని వార్త

## ప్రారంభమైన డిపార్ట్మెంటల్ స్థాయి కబడ్డీ పోటీలు

రామగిరి ,ప్రభాతవార్త:

రామగుండం 3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగులకు కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం వివిధ క్రీడలలో పోటీలను నిర్వహిస్తుందన్నారు.కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు.అంతేకాకుండా రీజినల్,కంపెనీ,కోల్ ఇండియా



స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి ఏరియా పేరు నిలబెట్టాలని కోరారు. కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, శర్వాన్ , పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివైపిఎం వి.సునీల్ ప్రసాద్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జవ్వాజి అంజయ్య, తోపాటు ఇతర క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సేవాపక్షం,మండల కార్యశాల విజయవంతం చేయాలి

మానకొండూర్, ప్రభాతవార్త:

మానకొండూర్ మండల కేంద్రంలో శనివారం బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో సేవా పక్షం మండల కార్యశాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మండల ఇంచార్జీ కన్నెబోయిన ఓదెలు హాజరై మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర కమిటీ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 02 వరకు సేవా పక్షం కార్యక్రమం పేరుతో వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం, భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవం సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, సెప్టెంబర్ 25న జన సంఘ్ వ్యవస్థాపకులు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతోత్సవ సందర్భంగా ప్రతి పోలింగ్ బూత్ లో మొక్కలు నాటాలని, అక్టోబర్ 02న మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతోత్సవాలను పోలింగ్ బూత్





స్థాయిలో మండల స్థాయిలో నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి, మాజీ మండలాధ్యక్షులు రాపాక ప్రవీణ్, సేవాపక్షం కార్యక్రమ మండల కన్వీనర్ అప్పని తిరుపతి, మండల కో కన్వీనర్లు దూలం కిరణ్ గౌడ్, భాషాబోయిన ప్రదీప్ యాదవ్, పోచంపల్లి శ్రీనివాస్ , రంగు శ్రీనివాస్ , ప్రభాకర్, మండల నాయకులు, కార్యకర్తలు హాజరైనారు.

## కట్టపై దుర్గంధం వెదజల్లుతున్న కోళ్ల కళేబరాలు

చిగురుమామిడి, ప్రభాతవార్త:



చిగురుమామిడి మండల కేంద్రం లోని గ్రామ ఊర చెరువు కట్ట చికెన్ సెంటర్ ల యజమానులకు అడ్డాగా మారింది. చికెన్ వ్యర్థాలు, చనిపోయిన కోళ్ల కళేబరాలతో కంపు కొడుతోంది. ఇష్టారాజ్యాంగా, యదేచ్ఛగా గుట్టలు గుట్టలుగా పడేస్తున్నారు. దీంతో దుర్గంధం వెదజల్లుతుంది. పక్కనే ఉన్న దారి గుండ నిత్యం వెళుతున్న లంబాడిపల్లి గ్రామస్తులు అట్టి దుర్గంధం తో ఇబ్బందులు పడుతూ వెళ్తున్నట్లు ప్రభాత వార్త ద్వారా ఆరోపిస్తున్నారు. ఇలా ఎన్నో రోజులుగా జరుగుతున్న ఈ తతంగం స్థానిక అధికారులు, పంచాయతీ కార్యదర్శి గానీ, స్పెషల్ ఆఫీసర్ గానీ పర్యవేక్షించడం, పట్టించుకోవడం లేదని చిగురుమామిడి గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. అసలే వర్షాకాలం పైగా ఈ దుర్గంధం భరించలేక పోతున్నామని, సమీప నివాసాల ప్రజలు అంటున్నారు. కళేబరాల మీద వాలుతున్న ఈగలు, దోమలతో అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉన్నదని అంటున్నారు.

## విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం

కాల్వ శ్రీరాంపూర్ .ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని ఎస్సీ బాయ్స్ హాస్టల్ లో శనివారం వసతిగృహ విద్యార్థితల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏఎన్ఎం సరోజన హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత గురించి తెలియచేసారు.వసతిగృహ సంక్షేమాధికారి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు ఈ సంవత్సరం లో ప్రభుత్వం నుండి పంపిణీ చేసిన నోట్‌బుక్స్,కార్పెట్,బెడ్‌షీట్,స్కూల్‌బ్యాగ్,స్కూల్ షూస్, స్పోర్ట్స్ షూస్, చెప్పులు, అందజేశారు. 9, 10వ తరగతి విద్యార్థులకు స్టడీ అవర్స్ విద్యార్థుల కు ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నామని తెలియజేశారు.విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు అందరు విద్యార్థులను వారికి ఇచ్చిన మెటీరియల్స్ గురించి వసతి గృహం లో అందిస్తున్న మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు. సమావేశం అనంతరం తల్లిదండ్రులు విద్యార్థులు వసతి పొందుతున్న గదులను, పరిసరాలను, బాత్‌రూమ్స్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు తల్లిదండ్రులు అందరూ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు వసతిగృహ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## యాత్ర దానంలో భాగస్వాములు అవ్వాలి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి యాత్రాదానం అనే మహోన్నత కార్యక్రమంలో భాగస్వాములవ్వాలని కరీంనగర్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ రాజు ఒక ప్రకటనలో శనివారం పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వార అనాథలు,నిరాశ్రయులైన వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులను ప్రసిద్ధ దేవాలయాలకు, పర్యాటక ప్రాంతాలకు, విహారయాత్రలకు తీసుకెళ్లొచ్చునీ వివరించారు.ప్రజలకు మెరుగైన రవాణా సేవలను అందించడంతో పాటు సామాజిక బాధ్యత గల సంస్థగా ముందుకు వచ్చి యాత్రాదానాన్ని సంస్థ ప్రారంభించదనీ స్పష్టం చేశారు.యాత్రాదానం బస్సుల బుకింగ్ కోసం ఆర్టీసీ డిపో అధికారులను సంప్రదించవచ్చనీ ఆ ప్రకటనలో వెల్లడించారు.

## మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లికి వినతి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు దళిత శక్తి వ్యవస్థాపకులు బొంకూరి సురేందర్ సన్నీ, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కల్లెపల్లి రవి వినతి పత్రాన్ని అందజేశారు.శనివారం ఎమ్మెల్యేను ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతి సమర్పించారు.దళితులకు 18 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ అమలు అయ్యేటట్లు చూడాలని విజ్ఞప్తి చేశారు. చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేస్తే దళితులకు న్యాయం జరుగుతుందని,ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేను కోరారు. అంబేద్కర్ అభయ హస్తం ద్వారా ప్రతి దళిత కుటుంబానికి రూ.12 లక్షలు అందేలా చూడాలని విన్నవించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికి తెలంగాణలోని దళిత సమాజానికి ఇచ్చిన హామీలు రిజర్వేషన్ల పెంపు, అంబేద్కర్ అభయ హస్తం పథకం అమలు కావడం లేదని ఎమ్మెల్యేకు వివరించారు.వీటికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.

## ఫొటోగ్రఫీలో నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవడానికి ఎక్స్‌పో దోహదం

- ఈ నెల 19 నుంచి 21 వరకు జరుగనున్న ఫొటో ట్రేడ్ ఎక్స్‌పోను విజయవంతం చేయాలి.
- పెద్దపల్లి జిల్లా ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు పోగుల విజయ్

ముత్తారం, ప్రభాతవార్త:



ఫొటోగ్రఫీలో నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవడానికి ఎక్స్‌పో కార్యక్రమం దోహదపడుతుందని పెద్దపల్లి జిల్లా ఫొటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు పోగుల విజయ్ అన్నారు.సెప్టెంబర్19,20,21 తేదీలలో హైదరాబాద్‌లో ఫోటోట్రేడ్ ఎక్స్‌పోను విజయవంతం పిలుపునిస్తూ ముత్తారం మండల కేంద్రంలోని మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోస్టర్లను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఫొటోగ్రాఫర్లంతా ఈ ట్రేడ్ ఎక్స్‌పోలో పాల్గొని నూతన సాంకేతికతపై అవగాహన పెంచుకునేందుకు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్ఫాన్,కోశాధికారి అల్లం సతీష్,ముత్తారం మండల వ్యవస్థాపక అధ్యక్షుడు అనుమ వీరస్వామి,మండల అధ్యక్షుడు వైద్య రాజేందర్,మండల కోశాధికారి సముద్రాల రాజేందర్, గుట్ల తిరుపతి, సముద్రాల శంకర్, రాజు, క్రాంతి, ప్రశాంత్ తదితరులున్నారు.

## నైపుణ్యాభివృద్ధి కోర్సుల శిక్షకురాలిగా పని చేయడానికి మహిళల నుండి దరఖాస్తుల ఆహ్వానం

రామగిరి,ప్రభాతవార్త:

2025-26 ఆర్థిక సంవత్సరానికి రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల సింగరేణి సేవా సమితి అధ్వర్యంలో నిర్వహించనున్న టైలరింగ్, మగ్గంవర్క్స్, ఫ్యాషన్ డిజైనింగ్, డిటిపి(కంప్యూటర్), స్పోకెన్ ఇంగ్లీష్, జూట్ బ్యాగ్స్ తయారీ మొదలగు నైపుణ్యాభివృద్ధి కోర్సుల శిక్షకురాలుగా పనిచేయడానికి ఆసక్తి, అర్హత, అనుభవం గల సింగరేణి ఉద్యోగుల కుటుంబ మహిళలు, పరిసర గ్రామాల మహిళల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.దరఖాస్తుతో పాటు సంబంధిత విభాగంలో అనుభవ ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డ్, విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు జతచేసి రామగుండం3 ఏరియా జీ.ఎం.కార్యాలయంలోని పర్సనల్ విభాగం నందు సెప్టెంబర్ 20 సాయంత్రం 5 గంటల లోపు అందజేయాలని కోరారు. ఇతర వివరాలకై ఏరియా పర్సనల్ విభాగం నందు సంప్రదించాలని తెలిపారు.

## మత్స్యకారుని వల కు చిక్కిన భారీ రెడ్ చేప

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ గ్రామానికి చెందిన బోళ్ల భూమయ్య అనే మత్స్యకారుడు రోజు లాగే చేపలు పట్టేందుకు శనివారం ఉదయం వెళ్ళాడు. ఈ క్రమంలో తన వలలు తీస్తుండగా ఎర్ర రంగులో ఉన్న వెరైటీ చాప భారీ సైజులో సైజులో కనిపించడంతో పైకి తీసి గమనించాడు. ఇలాంటి చేప ఇప్పటివరకు ఎల్ఎండి రిజర్వాయర్లో పడలేదని మత్స్యకారులు తెలిపారు. ఇది ఉత్తరప్రదేశ్ కు చెందిన చేపగా వలువురు చెబుతున్నారు. ఈ వెరైటీ చేపను చూసేందుకు గ్రామస్తులు ఆసక్తిగా తిలకించారు.ఇంత భారీ చేప వలలో చిక్కడం తో మత్స్యకారుడు ఆనందం వ్యక్తం చేశారు.

# నిరుపేద కుటుంబానికి అండగా మంత్రి అడ్లూరి

-మెరుగైన వైద్యం కోసం,ఎల్‌వోసి మంజూరు



ఎండపల్లి ప్రభాతవార్త:

అనారోగ్యంతో బాధ పడుతు చికిత్స పొందుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తికి ఎల్.ఒ.సి. మంజూరు చేసి, సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి అండగా నిలిచి భరోసా కల్పించారు,మండలంలోని గోడిసెల పేట గ్రామానికి చెందిన వన్నెల భీమ్ రెడ్డికి,, గగ రెండు నెలల క్రితం మోకాలికి శస్త్ర చికిత్స జరగగా, 80000,అలాగే అంతలోనే రెండవ మోకాలికి శాస్త్ర చికిత్స కు మెరుగైన వైద్యం కోసం 70000 , ఎల్ వో సి అవసరముందని, మాజీ సింగిల్ విండో చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకు వెళ్లగా, వెంటనే ఎల్‌ఓసి మంజూరు చేసి పేద కుటుంబానికి మంత్రి అండగా నిలిచారు.వెంటనే ఎల్‌ఓసిని గ్రామ శాఖ అధ్యక్షులు గోపు రాకేష్, వన్నెల భీమ్‌రెడ్డికి అందించారుకాగా సమస్యని సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి ఎల్‌ఓసి ఇప్పించిన మాజీ సింగిల్ విండో చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డికి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కంది కట్ల రాజేష్, మెరుగు సత్తయ్యా, సబ్బు కేశవ్, మరియు గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎరువుల విక్రయ కేంద్రం ప్రారంభించిన ఏఎంసి చైర్మన్



గొల్లపల్లి, ప్రభాతవార్త :

మండలంలోని మల్లన్న పేట గ్రామంలో గొల్లపల్లి ఫాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎరువుల విక్రయ కేంద్రాన్ని శనివారం ఏఎంసీ చైర్మన్ బీమ సంతోష్ ప్రారంభించారు. అనంతరం సంతోష్ మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామాల రైతులకు అందుబాటులో ఉండే మల్లన్న పేట గ్రామంలో సహకార సంఘం ఏర్పాటు చేయటం వల్ల రైతులకు లబ్ధి చేకూరుతుందని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ఇటీవల కలిసి విన్నవించామన్నారు. దానికి అనుగుణంగా మొదటగా గ్రామానికి ఎరువుల విక్రయ కేంద్రాన్ని మంజూరు చేశారన్నారు. స్థానిక నాయకులతో కలిసి ఎరువుల విక్రయ కేంద్రాన్ని ప్రారంభించి రైతులకు ఎరువులను అందజేశారు.ఈ సందర్భంగా రైతులు ఆనందం వ్యక్తం చేశారు.ఎరువుల విక్రయ కేంద్రం ఏర్పాటుకు కృషిచేసిన మంత్రి లక్ష్మణ్ కుమార్ కు ఏఎంసీ చైర్మన్, గ్రామ రైతులు కృతజ్ఞతలు తెలిపారు

## బాలాజీలో ఘనంగా హిందీ భాషా దినోత్సవం

నర్సంపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

నర్సంపేట మండలం లక్నేపల్లిలోని బాలాజీ టెక్నో స్కూల్లో శనివారం ఘనంగా హిందీ భాషా దినోత్సవంను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ పి .రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని హిందీ భాషా దినోత్సవ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు .భారత జాతీయ ఉద్యమంలో అఖిల భారతాన్ని జాగృతం చేసి ఏకతాటిపై నడిపేందుకు హిందీ భాష ఆనాడు దోహద పడిందని ,గాంధీజీ స్ఫూర్తితో 1949 సెప్టెంబర్ 14న రాజ్యాంగం లోని 351 వ అధికరణ ఎనిమిదవ షెడ్యూల్లో హిందిని కేంద్ర ప్రభుత్వం అధికార భాషగా గుర్తించిందని,గుర్తు చేశారు. అప్పటినుండి ప్రతి ఏటా సెప్టెంబర్ 14న హిందీ భాషా దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలిపారు. బీహార్ రాజేంద్ర సింహ తన 50వ పుట్టినరోజు 14 సెప్టెంబర్ 1949 సందర్భంగా హిందీని కేంద్ర ప్రభుత్వం అధికార భాషగా స్వీకరించారని , దేవనాగరి లిపిలో వ్రాసిన హిందీ 1950 జనవరి 26న అమలులోకి వచ్చిందని తెలిపారు.అనంతరం హిందీ భాషోపాధ్యాయుడు ఎం.డి రియాజుద్దీన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీ, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులందరూ హిందీ భాషలో కవితలు ,గేయాలను చార్ట్ పై రాసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విష్ణులత, నరసింహస్వామి, లలిత, ఎస్ .రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ బాలుర వసతి గృహం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం



బుగ్గారం ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో గవర్నమెంట్ ఎస్సీ బాలుర వసతి గృహం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆరోగ్యం ఆహార భద్రత పలు విషయాలపై విద్యార్థుల తల్లి తండ్రుతో పరిశీలన సమావేశం నిర్వహించారు, భోజన పట్టిక ఆరోగ్యం వంటి అంశ ములపై చర్చించి తల్లితండ్రుల యొక్క సలహా సూచనలు అడిగి తెలుసుకున్నారు.సమావేశం లో వసతి గృహ సంక్షేమ అధికారి టి మహేశ్వర్ సింగ్ విద్యార్థుల తల్లి తండ్రులు వసతి గృహ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## దుబ్బ రాజన్న ను దర్శించుకున్న రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కాల్వ సుజాత

సారంగాపూర్ ప్రభాత వార్త :





మండలంలోని పెంబట్ల కోనాపూర్ గ్రామ దుబ్బరాజేశ్వరస్వామి ని రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాలువ సుజాత శనివారం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. దేవాలయమునకు వచ్చిన కాలువ సుజత ను ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం వేదఆశీర్వాదము, స్వామివారి శేష వస్త్రము, చిత్రపటం, ప్రసాదములు అందజేశారు.ఈ కార్యక్రమం లో మాజీ వైస్ ఎంపీపీ రాంచంద్రారెడ్డి, ఆర్య వైశ్య సంఘం అధ్యక్షలు రాజన్న, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, ఆర్య వైశ్య సంఘం నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## నూతన నియామకం

ధర్మపురి, ప్రభాతవార్త:

ప్రభుత్వ విశ్రాంత పెన్షనర్ల సంఘం మండల శాఖ నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకోగా అధ్యక్షులుగా కొరిడె శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా ఇందారపు బండయ్య, ఉపాధ్యక్షులుగా మజీర్, రాపర్తి విజయలక్ష్మి ్మ , కోశాధికారిగా బొజ్జ శంకర్, గౌరవ అధ్యక్షులుగా మ్యాన రాజయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా సుభాష్ రావు, కంట అంజయ్యలు వ్యవహరించగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సభ్యులందరూ సన్మానించారు.

## ప్రారంభమైన విశ్వకర్మ బ్రహ్మోత్సవాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



విశ్వకర్మ బ్రహ్మోత్సవాలు గొల్లపల్లి మండల కేంద్రంలోని గాయత్రి మాత విశ్వబ్రాహ్మణ సంఘ భవనంలో ఘనంగా ప్రారంభమయ్యాయి.కర్రతో తయారుచేసిన విశ్వకర్మ ఉత్సవ విగ్రహాన్ని విగ్రహ దాత సజ్జనపు రాములు ఇంటి వద్ద నుండి మహిళలు మంగళహారతులతో తరలివచ్చి సంఘ సభ్యులు, యువతి యువకులు మంగళ వాయిద్యాలతో ఎదుర్కొని సంఘ భవనంలో అర్చకుల వేదమంత్రాల మధ్య విగ్రహ ప్రతిష్ట చేశారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు, పట్టణ,యువజన సంఘం అధ్యక్ష, కార్యదర్శులు,భలభక్తుల కిషన్,పొలకల రాజగణేశ్,దేవరకొండ కర్ణాకర్,తిప్పర్తి రాజ్ కుమార్, సజ్జనపు రవి,కార్యవర్గ సభ్యులు, మహిళలు యువతీ యువకులు పాల్గొన్నారు.

## ధర్మపురిలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ టోర్నీ ప్రారంభం



ధర్మపురి,ప్రభాతవార్త:

నెహ్రూ యువ కేంద్రం, మై భారత్ ఆధ్వర్యంలో ధర్మపురి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శనివారం బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ టోర్నిని డిస్ట్రిక్ట్ చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ భూమేష్ ప్రారంభించారు.ఇట్టి టోర్నీలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 200 మంది క్రీడాకారులు పాల్గొనగా కబడ్డీ ,వాలీబాల్ ఇతర ఆటల్లో పోటీలు నిర్వహించారు. కొన్ని జట్లు ఫైనల్ కు చేరగా ఆదివారంతో టోర్నీ ముగిస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మై భారత్ జగిత్యాల యువజన స్వచ్ఛంద సేవకుడు మారం గణేష్, ప్రోగ్రాం నిర్వాహకులు వినోద్, చందు, వెంకటేష్,హరీష్, మల్లికార్జున్, అభి, రాహుల్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో అరాచక పాలన

- ప్రశ్నిస్తే కేసులు
- అడిగితే కూల్చివేతలు
- చిరు వ్యాపారులను రోడ్డున పడేస్తూ రాక్షస ఆనందం
- ఈ నెల 15న బంద్, ఛలో కలెక్టరేట్
- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, ప్రభాతవార్త: రామగుండంలో 21 నెలలుగా అరాచక పాలన సాగుతుందని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు కౌశిక హరితో కలిసి మాట్లాడారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ప్రజాస్వామ్యం ఖూనీ చేస్తున్నారని అన్నారు. ప్రశ్నించే వారిపై కేసులు పెడుతున్నారని, అడిగితే కూల్చివేతలు చేపడుతూ రామగుండం ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తూ రాక్షస ఆనందం పొందుతున్నారని అన్నారు. రామగుండం నియోజకవర్గంలో చట్టాలు ఎమ్మెల్యేకు చుట్టాలుగా మారాయని విమర్శించారు. కూల్చివేతల పేరుతో చిరు వ్యాపారులను రోడ్డున పడేస్తూ రాక్షస ఆనందం పొందుతున్నారన్నారు. రోడ్డు వెడల్పు పేరుతో జరుగుతున్న కూల్చివేతలు చిరు వ్యాపారుల జీవితాలను నాశనం చేశాయన్నారు. ప్రజలు ప్రశ్నిస్తే కేసులు పెట్టి బెదిరింపులకు పాల్పడుతున్నరని, నేపాల్‌లో ప్రజలు అరాచక పాలనను భరించలేక ప్రధాని సీటు దింపేశారని, రామగుండంలో పునరావృతం కాకుండా జాగ్రత్తపడాలని సూచించారు. ఒకరు షాపులకు పర్మిషన్ ఇస్తే మరొకరు వచ్చి కూల్చేస్తున్న పరిస్థితి నెలకొన్నదని, దీంతో చిన్న వ్యాపారులు నష్టపోతున్నారని, వారికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. గోదావరిఖనిని ఏం చేయదలుచుకున్నారు..? అసలు మీ ప్రణాళిక ఏమిటి..? ప్రజలకు బహిరంగంగా వివరించాలని అన్నారు. ప్రజలు అడిగిన ప్రశ్నలకు



సమాధానం చెప్పకుండా పాలేరులతో మాట్లాడిస్తున్నారని ఆరోపించారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతం, ఎన్టీపీసీలో కుల్చివేసినా దుకాణదారులకు నష్టపరిహారం చెల్లించాలని, వారికి ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ చిరు వ్యాపారులు పట్ల పోరాడుతుందని, సోమవారం బంద్‌తోపాటు ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ కార్పొరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, గాదం విజయ, బాదె అంజలి, నాయకులు బొడ్డు రవీందర్, నారాయణదాసు మారుతి, బొడ్డుపల్లి శ్రీనివాస్, గుంపుల లక్ష్మి, నూతి తిరుపతి, మేతుకు దేవరాజ్, నీరటి శ్రీనివాస్, తోకల రమేష్, నట్టు శ్రీనివాస్, ఆర్శనపల్లి శ్రీనివాస్, సింహాచలం రత్నాకర్, జక్కుల తిరుపతి, బుర్ర వెంకటేష్, ఇరుగురాళ్ల శ్రావణ్, ఆవునూరి వెంకటేష్, కర్రీ ఓదెలు, యాసర్ల తిమోతి, చింటూ, కోడి రామకృష్ణ, కనకలక్ష్మి, బచ్చాల రాములు, రామారాజు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ భద్రతలతో అందరూ బాధ్యతగా వ్యవహరించాలి





- చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై సమాచారం అందించాలి
- గోదావరిఖని ఏసిపి మడత రమేష్
- కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: మనకెందుకులే అనుకోకుండా సమాజ భద్రతలో అందరూ బాధ్యతగా వ్యవహరించాలని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ అన్నారు. గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి ఆధ్వర్యంలో రాంనగర్, సీతానగర్, మల్లికార్జున్ నగర్, లెనిన్ నగర్, 2ఎ మోరీ, ఆర్‌సిఓఎ క్లబ్ ప్రాంతాల్లో 80 మంది సిబ్బందితో 8 టీమ్‌లుగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో భాగంగా ఏక కాలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇండ్లలో సోదాలు నిర్వహించి, అనుమానస్పద వ్యక్తులను తనిఖీ చేశారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలను సీజ్ చేసి జరిమానాలు విధించారు. ఇతర రాష్ట్రాల, ప్రాంతాల నుండి వచ్చి కూలి పని చేసేవారికి ఇండ్లు కిరాయి ఇచ్చే ముందు వారి పూర్తి వివరాలు, ఎక్కడ నుండి వచ్చారు, గతంలో ఎక్కడ ఉన్నారు, వారి కుటుంబ సభ్యుల వివరాలు, ఆధార్ వివరాలు తెలుసుకోవాలన్నారు. గతంలో ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి అక్రమ రవాణా చేసిన వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని, వారితో పాటు గంజాయి అమ్మే వారిపై, సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. యువత, ప్రజలు చుట్టుపక్కల గాని, మీ కాలనీలో గానీ ఎవరైన గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, వినియోగం లాంటి చర్యలకు పాల్పడినట్లుగా గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. పిల్లలపై తల్లితండ్రులు, పెద్దలు దృష్టి సారించాలని, వారి ప్రవర్తన, స్నేహాలు, కదలికలు వారు ఫోన్‌లలో చెడు వీడియోలు చూస్తున్నారా, ఏమైనా ఆన్‌లైన్ గేమ్స్ ఆడుతున్నారా గమనించాలని, వారి అలవాట్లపై దృష్టి సారించాలని సూచించారు. చట్ట వ్యతిరేకమైన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడమైందని తెలిపారు. యువత బాధ్యతాయుతంగా వివరిస్తూ మనకెందుకులే అనుకోకుండా సమాజ భద్రతలో తమవంతు బాధ్యతగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలపాలని, తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. సోషల్ మీడియాలో వస్తున్న అనేక వెబ్‌సైట్ల ద్వారా సైబర్ నేరగాళ్ల నేరాలకు పాల్పడుతున్నారని, సైబర్ నేరాలు ఎక్కువ అవుతుండడంతో రామగుండం సైబర్ క్రైమ్స్ పోలీసులు సైబర్ నేరాలపై, గంజాయి, డ్రగ్స్ పై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. కాలనీవాసులందరూ కలిసి తమ తమ ప్రదేశంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకొని నేరాలు నియంత్రణకు పోలీస్ వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ రవీందర్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వర్ రావు, ఎస్ఐ రమేష్, భూమేష్, అనూష, టిజిఎస్‌పి ఎస్ఐలు నవీన్, రాజేష్, వన్‌టౌన్ పోలీస్ సిబ్బంది, టిజిఎస్‌పి సిబ్బంది ఉన్నారు.

# రేషన్ డీలర్ల ఎంపికపై నీలి నీడలు ?

◆ఆరంభంలో ఉన్న హడావిడి ఎంపిక పై ఏది?

చిగురుమామిడి, ప్రభాత వార్త: చిగురుమామిడి మండలం లో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల ఎంపికపై హడావుడి దరఖాస్తులు, పరీక్ష, ఇంటర్వ్యూ నిర్వహించిన అధికారులు ఫలితాలు మాత్రం ఇప్పటి వరకు ప్రకటించలేదని నిరుద్యోగ అభ్యర్థులు వాపోతున్నారు. మండలం లోని నాలుగు గ్రామాల్లో అయిదు డీలర్ల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిసింది. ఇందులో సీతారాంపూర్ 01, బొమ్మనపల్లి 02, ఉల్లంపల్లి 01, పీచుపల్లి 01 ఖాళీలు ఉన్నట్లు సమాచారం. అయితే ఎంపిక ప్రక్రియ వరకు వచ్చి ఎందుకు ఆగిపోయిందని సంబంధిత రెవిన్యూ అధికారులను ప్రభాత వార్త వివరణ కోరగా రేషన్ డీలర్ల ఎంపిక ప్రక్రియ జిల్లా అధికారుల చేతుల్లో ఉన్నదని అంటున్నారు. ఏది ఏమైన దరఖాస్తు చేసుకున్న, పరీక్ష రాసి, ఇంటర్వ్యూ కు హాజరైన నిరుద్యోగులు మాత్రం ఆశతో ఎదిరి చూస్తున్నారు. మే నెలలో పరీక్ష రాసి, జులై లో ఇంటర్వ్యూలకు హాజరైనట్లు సదరు అభ్యర్థులు తెలుపుతున్నారు. అధికారులు ఇప్పటికైనా రేషన్ డీలర్ల ఎంపిక పై కమ్ముకున్న నీలి నీడలను వెంటనే తొలగించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# కక్షిదారులకు రాజీమార్గమే రాజమార్గం

◆జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునిత కుంచా

మంథని ప్రభాతవార్త:



సుప్రీంకోర్టు ఆదేశానుసారం లోక్ అదాలత్లో కక్షి దారులు రాజీమార్గమని, రాజీ చేసుకోవడం ఇరువురు గెలుపుకు నాంది పలుకుతుందని పెద్దపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునిత కుంచాల అన్నారు. శనివారం మంథని పట్టణంలోని సీనియర్ సివిల్ జడ్జీ కోర్టులో లోక్ అదాలత్ కార్యక్రమంలో పాల్గొని ఆమె మాట్లాడారు. లోక్ అదాలతో కక్షిదారులు ఇరువురు స్నేహ పూర్వ వాతావరణముతో కలుసుకొని, కోపాలు, భావోద్వేగా లేకుండా, డబ్బులు, సమయం వృధా కాకుండా వారి సమస్యలను పరిష్కరించుకోవడం ఇరువురి కి సంతోష కారణమన్నారు. కక్షిదారులు రాజీమార్గంలో వచ్చినట్లయితే, ఒక ప్రక్క కోర్టుకు, మరొక ప్రక్క సమయం కూడా వృధా కాదని, ఇతర అత్యవసర కేసులో పరిష్కరించుటకు, సమయం దొరకు తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కక్షిదారులు, ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియరు సివిల్ జడ్జి వి. భవాని, అడిషనల్ జూనియరు సివిల్ జడ్జీ ఎ.సుదారాణి, రెవెన్యూ డివిజనల్ అధికారి బి. సురేష్, గోదావరిఖని ఏసిపి మడత రమేష్, అసోసియేషన్ అధ్యక్షుడు హరి బాబు, తహసీల్దార్ కుమార స్వామి న్యాయవాదులు, వివిధ బ్యాంకుల అధికారులు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా లోకదాలతో 271 కేసులు పరిష్కారం అయ్యాయి.

# భీమేశ్వరాలయనికి వచ్చే భక్తుల భద్రతపై ప్రత్యేక దృష్టి



◆ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలి

◆జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

వేములవాడ టౌన్ ప్రభాతవార్త: రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధమైన భీమేశ్వరాలయనికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...వివిధ ప్రాంతాల నుండి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భద్రతా చర్యలు పటిష్టం చేయాలని, వివిధ ప్రాంతాల నుండి వచ్చే వాహనాలకు ట్రాఫిక్ సమస్యలు రాకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో క్యూ లైన్స్, విఐపి దర్శనం, కోడె మొక్కుల దర్శనం, వీఐపీ రోడ్డు, పార్కింగ్ స్థలాలు, భక్తుల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించి భక్తుల రాకపోకలు సాఫీగా జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎస్పీ వెంట పట్టణ ఇన్స్పెక్టర్ వీం ప్రసాద్, ట్రాఫిక్ ఆర్.ఎస్.ఐ రాజు , ఈఈ రాజేష్, డీఈ మైపాల్ రెడ్డి, ఏఈఓ శ్రావణ్ కుమార్, ఏఈ నాగరాజ్, ఆలయ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వాస్తవ లాభాలు పకటించి 35శాతం వాటా చెల్లించాలి

**ఎఐటియుసి ఆర్జీ 2 బ్రాంచ్ కార్యదర్శి జిగురు రవీందర్**

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**

2024-25 ఆర్థిక సంవత్సరంలో సింగరేణికి వచ్చిన వాస్తవ లాభాలు ప్రకటించి, కార్మికులకు 35శాతం లాభాల వాటా 35 ఇవ్వాలని ఎఐటియుసి ఆర్జీ 2 బ్రాంచ్ కార్యదర్శి జిగురు రవీందర్ డిమాండ్ చేశారు. శనివారం యైటింక్లయిన్‌కాలనీ ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణిలో గుర్తింపు సంఘంగా ఎఐటియుసి గెలిచిన తరువాత గత సంవత్సర కాలంగా రెండు సార్లు డైరెక్టర్ (పా)తో, సిఅండ్ఎండితో ఒకసారి సమావేశాలు జరిగినప్పటికీని ఒప్పుకున్న అంశాలకు కూడా సర్క్యులర్‌లు జారీ చేయకుండా కాలయాపన చేయడంతో ఎఐటియుసితో శుక్రవారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో జరిగిన స్ట్రక్చర్ సమావేశాన్ని యాజమాన్యం మొండి వైఖరికి నిరసనగా బహిష్కరించడం జరిగిందన్నారు. కార్మికుల స్వంత ఇంటి పథకంపై



యాజమాన్యం వేసిన కమిటీ ఇంతవరకు ఒక సమావేశం కూడా నిర్వహించలేదని, దీనిపై 2009వ సంవత్సరంలో సొంతింటి పథకంపై యాజమాన్యం సర్క్యులర్ ఇచ్చినప్పటికీనీ ఆనాడు కార్మికులు ఇష్టం పడలేదని, దాన్నే అమలు చేయండి అంటే కాలయాపన చేయడం వలన కార్మిక వర్గం నష్టపోతున్నదని, 250 గజాల స్థలం ఇవ్వాలని లేకపోతే 20 లక్షల వడ్డీ లేని రుణాన్ని ఇచ్చి సొంతింటి కల నెరవేర్చాలని డిమాండ్ చేశారు. మెడికల్ బోర్డు విషయంలో పది సంవత్సరాల నుండి కొనసాగిన ఆనాడు లేని ఎసిబి బూచి చూపి బోర్డు ఆపడం యాజమాన్యం చేసిన తప్పు అని, దీన్ని గతంలో లాగా మెడికల్ బోర్డు పెట్టాలని అన్నారు. ఇన్‌కంటాక్స్ విషయంలో కోల్ ఇండియా మాదిరిగా పెర్క్స్‌పై రికవరీ చేసిన వాటిని రిఫండ్ చేయాలని డిమాండ్ చేయడం జరిగిందని, కానీ సింగరేణిలో లాభాల్లో వాటా ఇస్తున్నాం కాబట్టి ఇవ్వలేమని అంటున్నారని, ఇది సరైన విధానం కాదని చెప్పడం జరిగిందని, కానీ యాజమాన్యం దీనిపై నిర్ణయం తీసుకోకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. అదేవిధంగా మారుపేర్ల మార్పిడి, క్యాడర్ స్కీమ్ అమలు, క్లర్కుల ఖాళీలు భర్తీ చేయడం, యాక్టింగ్ క్లర్కులను పర్మినెంట్ చేయడం, కాంట్రాక్ట్ కార్మికుల హైపవర్ వేతనాలు తదితర సమస్యలపై సింగరేణి మొండి వైఖరిని అవలంబిస్తూ కాలయాపన చేస్తుందని అన్నారు. ఇంకా కాలయాపన చేస్తే ఎఐటియుసి ఆద్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కేంద్ర ఉపాధ్యక్షుడు ఎల్ ప్రకాష్, కేంద్ర కార్యదర్శి కే రాజరత్నం, అన్నారావు మామిడి మహేందర్, బుర్ర తిరుపతి, మహేందర్, కోంద్ర సత్యనారాయణ, సిగ్గం శంకర్, పోచన్న, లింగయ్య, మల్లేష్, వెంకటస్వామి, కుమారస్వామి, జితేందర్, నరేష్, రాజశేఖర్, నారాయణ, ప్రసాద్ తదితరులున్నారు.

# ఛలో ప్రజా భవన్ కార్యక్రమం విజయవంతం

**కాంట్రాక్టు కార్మిక సంఘాల జెఎసి నాయకులు**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులంతా అనేక నిర్బంధాలను దాటుకొని ఛలో ప్రజా భవన్ కార్యక్రమాన్ని విజయవంతం అయ్యిందని, ఈ సందర్భంగా కాంట్రాక్టు కార్మికులకు కాంట్రాక్టు కార్మిక సంఘాల జెఎసి నాయకులు వేల్పుల కుమారస్వామి, తోకల రమేష్, మద్దెల శ్రీనివాస్, ఈసంపల్లి రాజేందర్ కృతజ్ఞతలు తెలిపారు. గోదావరిఖనిలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జెఎసి రామగుండం రీజియన్ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో కాంటాక్ట్ కార్మికుల శ్రమతోనే లాభాలు వస్తున్నాయని, వారికి 20 వేల లాభాల వాటా చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన కనీస వేతన జీఓల విడుదలలో కూడా జాప్యం జరుగుతున్నదని, ఫలితంగా కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెరగడం లేదని అన్నారు. ఇతర ప్రభుత్వ పరిశ్రమంలో చెల్లిస్తున్న విధంగా సింగరేణిలో కూడా జీవోకు అదనంగా వేతనాలను చెల్లించాలని, దీని మూలంగా రాష్ట్ర ప్రభుత్వంపై ఒక రూపాయి కూడా భారం పడదని వారు



తెలియజేశారు. సింగరేణి సాధిస్తున్న లాభాలను కాంట్రాక్ట్ కార్మికులకు శ్రమ ఉన్నదని, దానికి అనుగుణంగానే 20 వేలు లాభాల వాటా చెల్లించాలని వారు కోరారు. గతంలో సింగరేణి యాజమాన్యం హామీ ఇచ్చిన సెలవులు ఈఎస్ఐ, క్యాటగిరి ఆధారంగా వేతనాలు తదితర సమస్యల పరిష్కారంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఛలో ప్రజా భవన్ సందర్భంగా సమస్యల పరిష్కారానికి మంత్రుల ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోరారు. మంత్రులు, సింగరేణి సిఅండ్ఎండి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై స్పందించిన హామీలు ఇచ్చినందుకు సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఇచ్చిన హామీలను అమలు చేయని పక్షంలో హామీల అమలు కోసం భవిష్యత్ పోరాటాలకు కార్మికుల సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు

# టిబిజికెఎస్ జిడికె 1వ ఇంక్లయిన్ ఫిట్ సెక్రటరీగా కానుగంటి మురళీకృష్ణ

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



టిబిజికెఎస్ జిడికె 1వ ఇంక్లయిన్ ఫిట్ సెక్రటరీగా కానుగంటి మురళీకృష్ణ, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీగా ప్రదీప్ నియమితులయ్యారు. గోదావరిఖనిలోని టిబిజికెఎస్ కేంద్ర కార్యాలయంలో జిడికె 1వ ఇంక్లయిన్ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా వారిని నియమిస్తూ ఆర్జీ 1 ఉపాధ్యక్షులు వడ్డెపల్లి శంకర్ ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్, టిబిజికెఎస్ హయాంలో 19వేల మందికి కారుణ్య నియమకాల ద్వారా ఉద్యోగాలు లభించాయని, ప్రస్తుతం మెడికల్‌బోర్డు ఎత్తివేసే కుట్ర జరుగుతుందని, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు సమస్యల పరిష్కారంలో విఫలమయ్యాయని అన్నారు. కార్మికులందరూ కలిసి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అధికార ప్రతినిధి పర్లపల్లి రవి, కోశాధికారి చెల్పూరి సతీష్, జనగామ మల్లేష్, వాసర్ల జోసెఫ్, పులిపాక శంకర్, పల్లె సురేందర్, బొమ్మ రాజశేఖర్, రాజయ్య, చంద్రయ్య, పంబాల నాగరాజు, దొడ్డి శరత్ బాబు, శుద్ధ శ్రీనివాస్, సంఘ స్వామి, సుతారి రాజేందర్, కుక్కల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓసిపి 5ని సందర్శించిన ఇడి కోల్ మూవ్‌మెంట్

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని ఓసిపి 5ని ఇడి కోల్ మూవ్‌మెంట్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ వెంకన్న జాదవ్ జిఎం డి.లలిత్ కుమార్‌తో కలిసి శనివారం సందర్శించారు. అదేవిధంగా స్థానిక పవర్ హౌజ్ కాలనీ శ్రీ దుర్గ మాత దేవాలయం ఓల్డ్ 18 మెగావాట్ల పవర్ హౌస్ వద్ద ఈ మధ్యనే ప్రారంభించిన పార్క్ వద్ద కొబ్బరి మొక్కలు నాటారు. ఓపెన్ కాస్ట్ గనిలో జరుగుతున్న పనులను పరిశీలించి, రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తూ నాణ్యతతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేయాలన్నారు. వారి వెంట జిఎం క్వాలిటి మజుందార్, ఓసిపి 5 ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్, డిజిఎం ఫారెస్ట్రీ బానోత్ కర్ణ, డిజిఎం క్వాలిటి హరిసింగ్, మేనేజర్స్ రమేష్, అనిల్ గబాలే, సేఫ్టీ ఆఫీసర్ పొనగోటి శ్రీనివాస్, అధికారులు సురేందర్‌రాజు, బ్రహ్మాజీ, దీటి చంద్రమోళి, వీరా రెడ్డి తదితరులున్నారు.



# వినాయకుడి విగ్రహ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



రామగుండం కార్పొరేషన్ కార్యాలయం సమీపంలోని పెట్రోల్ బంక్ ఎదురుగా ఏర్పాటు చేస్తున్న వినాయకుడి విగ్రహ స్థలాన్ని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ శనివారం పరిశీలించారు. ఆ ప్రాంతం చుట్టుపక్కల ఆవరణలో ఉన్న చెత్త, మురికిని తొలగించేందుకు జెసిబి సహాయంతో శుభ్రపరిచే పనులను ప్రారంభించారు. ప్రజల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, భక్తుల సౌకర్యార్థం, పండుగల శోభ పెంచే దిశగా శ్రద్ధ చూపుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడి వారి అభిప్రాయాలను ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ అధికారులు, పార్టీ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వీర్నేశను శాలువాతో సత్కరించిన ఎస్సై రమేష్

**ఓదెల, ప్రభాతవార్త:**



ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన ప్రతిభావంతుడైన ఫోటోగ్రాఫర్ ఇరుకుల్ల వీరేశం ఫోటోగ్రఫీ రంగంలో విశేష కృషి చేస్తూ ముందుకు సాగుతున్నాడు. పొత్కపల్లి కేంద్రంలో మాస్టర్ ఫోటో స్టూడియో నిర్వహిస్తూ, తన సృజనాత్మకతతో ఫోటోగ్రఫీలో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నాడు. తాజాగా ఆగస్టు నెలలో జరుపుకున్న వరల్డ్ ఫోటోగ్రఫీడే సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ పోటీలలో విజేతగా నిలిచి ఘనత సాధించాడు. ఈ విజయాన్ని పురస్కరించుకొని పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ శనివారం ప్రత్యేకంగా వీరేశం ను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ..ఫోటోగ్రఫీ అనేది కేవలం వృత్తి మాత్రమే కాకుండా కళ. ఇరుకుల్ల వీరేశం ప్రతిభకు ఈ అవార్డు నిదర్శనం. రాబోయే రోజుల్లో ఆయన అంతర్జాతీయ స్థాయిలో కూడా రాణించి మరెన్నో అవార్డులు, రివార్డులు సొంతం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లు, పాల్గొని వీరేశానికి శుభాకాంక్షలు తెలిపారు. ఒక చిన్న గ్రామం నుండి ప్రారంభమై, రాష్ట్రస్థాయి విజేతగా నిలిచిన వీరేశం ప్రయాణం యువతకు ఎంతో స్ఫూర్తినిస్తుందని అభిప్రాయపడ్డారు. ఫోటోగ్రఫీ రంగంలో తన ప్రతిభను నిరూపిస్తూ, పెద్దపల్లి జిల్లా ఫోటోగ్రాఫర్ల గౌరవాన్ని రాష్ట్రస్థాయిలో నిలబెట్టినందుకు అందరూ గర్వపడుతున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో సంగం నాయకులు అల్లం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సదాశివ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం

**ఓదెల, ప్రభాతవార్త:**

సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 10సంవత్సరాలుగా ఓదెల మండలం లో నేత్ర అవయవ శరీర దానాలపై చేస్తున్న కృషికి గాను ప్రజలు చైతన్యవంతులై మరణానంతరం స్వచ్ఛందంగా నేత్రదానం చేస్తామని గ్రామ మాజీ సర్పంచుల ఆధ్వర్యంలో తీర్మానం చేసి అట్టిప్రతిని కలెక్టర్ కు సమర్పించిన సందర్భాన్ని గుర్తించి ప్రతిష్టాత్మక మైన ఎలక్ట్రానిక్ మీడియా ఛానల్ బిబిసి ప్రవీణ్ వారి బృందం ఓదెల అబిడిపల్లె గ్రామాలకు వచ్చి దాతల కుటుంబాలతో ముఖాముఖి మాట్లాడి సదాశయ ఫౌండేషన్ ముఖ్యులతో మాజీ సర్పంచులు వారి సేవలను కొనియాడారు. స్టోరీ చేసి సమాజ మంతటికి ప్రచారం చేస్తున్న వారి బృందానికి మా సదాశయ ఫౌండేషన్ పక్షాన హృదయపూర్వకకృతజ్ఞతలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఉమా మహేశ్వరి ప్రేమ్ సాగర్ రెడ్డి, ఆకుల మహేందర్ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేర్గు భీష్మాచారి ప్రధానోపాధ్యాయులు ఓదెలటీం సభ్యులుతెలిపారు.

# సర్క్యులర్‌లు జారీ చేయనందుకే స్ట్రక్చర్ కమిటీ సమావేశాన్ని బైకాట్ చేశాం

మొండికేస్తే సమ్మెకు పిలుపు నిస్తాం

ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణిలో యాజమాన్యం నిర్వహించిన స్ట్రక్చర్ కమిటీ సమావేశాలలో గుర్తింపు సంఘం ఏఐటియుసితో ఒప్పుకున్న కార్మికుల సమస్యలపై ఇంత వరకు వాటి అమలు కోసం సర్క్యులర్‌లు జారీ చేయలేదని, వాటిని పరిష్కరించేంత వరకు స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో పాల్గొన బోమని, అందుకే శుక్రవారం హైదరాబాద్‌లో యాజమాన్యం ఏర్పాటు చేసిన స్ట్రక్చర్ కమిటీ సమావేశాన్ని బహిష్కరించామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ పేర్కొన్నారు. శనివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో గుర్తింపు సంఘం ఏఐటియుసి గెలిచిన తరువాత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం యాజమాన్యంకు లేఖ రాయడం జరిగిందని, దానిపై ఇప్పటి వరకు రెండు సార్లు డైరెక్టర్ పా స్థాయి, ఒక సారి సి అండ్ ఎండి స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశాలు జరిగాయని, అందులో కొన్ని సమస్యల్ని అంగీకరించిన యాజమాన్యం ఇంత వరకు సర్క్యులర్‌లు జారీ చేయలేదని ఆయన పేర్కొన్నారు. సమస్యలు పరిష్కారం కాలేదని కొన్ని కార్మిక సంఘాలు ఏఐటియుసిపై అనవసరపు విమర్శలు చేస్తూ తప్పు దోవ



పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా సర్కారు సంఘం ఐఎన్‌టియుసి సమస్యలు పరిష్కారం కాకుండా యాజమాన్యాన్ని, అధికారులను బెదిరిస్తూ అడ్డుకుంటూ ఏఐటియుసిని బద్నాం చేస్తుందని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా యాజమాన్యంపై ఐఎన్‌టియుసి నాయకులు ఒత్తిడి చేయడం వల్ల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే అన్ని కార్మికసంఘాలను కలుపుకొని ఏఐటియుసి సమ్మెకు పిలుపునిస్తుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు గుర్రం ప్రభుదాస్, దాసరి శ్రీనివాస్, అటికేటి రాజు, బొల్లి శ్రీనివాస్, దోరగండ్ల మల్లయ్య, ఏవిఎస్ ప్రకాశ్, నేరెళ్ళ సదయ్య, సమ్మి రెడ్డి, చెప్యాల మహేందర్ రావు, ఎర్రగొల్ల చేరాలు, ఆర్.రాజేశ్వరరావు, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

---

# రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య

గోదావరిఖని, ప్రభాతవార్త:



బొగ్గు గనుల వేలం పాటలో పాల్గొనాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని మేము స్వాగతిస్తున్నామని బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య అన్నారు. సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ రామగుండం ఏరియా ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి వై.సారంగపాణి హాజరై మాట్లాడారు. రాజకీయ ఎజెండాతో కార్మిక సంఘాలు పబ్బం గడిపాయని, దీంతో సింగరేణి కార్మికులకు నష్టం కలిగించాయని అన్నారు. ఆ సంఘాలు సింగరేణి భవిష్యత్తును, ప్రగతిని, అభివృద్ధిని అడ్డుకంటున్నాయని అన్నారు. రాజకీయ కారణాలతో సంఘాలు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేక ధోరణి ప్రదర్శించి సింగరేణి సంస్థకు తీవ్ర నష్టాన్ని కలిగించాయన్నారు. ఇప్పటికైనా కార్మిక సంఘాలు రాజకీయ పార్టీల కోసం కాకుండా కార్మికుల శ్రేయస్సు కోసం, సింగరేణి అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు. యూనియన్ ఏరియా ఉపాధ్యక్షులు కర్రావుల మహేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న సాయవేణి సతీష్, ఎల్లావుల కోటయ్య, గంగిశెట్టి నరసింహులు, సంగాని సాంబయ్య, పల్లె శ్రీనివాస్, తాట్ల లక్ష్మయ్య పెంచాలని, చెన్న సతీష్ తదితరులు పాల్గొన్నారు.

---

# ప్రవక్త చూపిన మానవత మార్గాన్ని ఎంచుకోవాలి

జమాతే ఇస్లామి నాయకులు అబ్దుల్ హై జావేద్, ఎం.ఎ.మోహిద్

పెద్దపల్లి, ప్రభాతవార్త:

మహ్మద్ ప్రవక్త చూపిన మానవతా మార్గాన్ని ఎంచుకొని యువత జీవితంలో స్థిరపడాలని జమాతే ఇస్లామి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ హై జావిద్, హింద్ పట్టణ అధ్యక్షులు ఎంఎ. మోహిద్ పిలుపునిచ్చారు. శనివారం మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా పెద్దపల్లి సివిల్ ఆసుపత్రిలో జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త అందరివారని అన్నారు. ఆయన చూపిన మానవతా మార్గంలో నడవడం, ఆయన బోధనలను అనుసరించడం ద్వారానే సమాజంలో శాంతి, సహనం, పరస్పర గౌరవం నెలకొంటాయని అన్నారు. రాబోవు రోజుల్లో వివిధ సామాజిక, విద్యా, సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు, విద్యార్థుల కోసం వ్యాసరచన, క్విజ్ పోటీలు, వికలాంగులకు పండ్లు, పేదలకు ఆహారం పంపిణీ, యువతలో అవగాహన కార్యక్రమాలు వంటి ప్రత్యేక కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖలీల్ అహ్మద్, షోయబ్ ఉల్లఖాన్, సయ్యద్ ముజావుద్దీన్, సయ్యద్ ఇమ్రాన్ సూఫీ, షేక్ అహ్మద్, ఎం ఏ కలీం, ఎం ఏ హాది, మొహమ్మద్ రఫీ, వహీద్, రోఫ్ అజీజ్, రహీం అజీజ్, ఫైజాన్



అన్వర్, ఆరిఫ్ ఉద్దీన్, జమీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

---

# 99శాతం సింగరేణి కార్మికులు సొంతిల్లునే కోరుకుంటున్నారు

సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి

గోదావరిఖని, ప్రభాతవార్త:

99శాతం సింగరేణి కార్మికులు సొంతిల్లునే కోరుకుంటున్నారని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (ఎస్‌సిఇయు) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి తెలిపారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా ఎస్‌సిఇయు ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా ఈ నెల 11, 12 తేదీలలో కార్మికుల సొంతిల్లు అమలుపై నిర్వహించిన బ్యాలెట్ ఓటింగ్ అభిప్రాయ సేకరణ ఫలితాలను విడుదల చేశారు. బ్యాలెట్ ఓటింగ్ లో వాతావరణ ప్రభావం వర్షాన్ని లెక్క చేయకుండా, యజమాన్యం నిర్బంధాలను, ఇతర కార్మిక సంఘాల తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టి సిఐటియు నిర్వహించిన ఓటింగ్‌లో పాల్గొన్న 22,068 మంది కార్మికులకు అభినందనలు తెలియజేశారు. అందులో 21836 మంది మాకు సొంతిల్లే కావాలని ఓట్ల ద్వారా అభిప్రాయం వ్యక్తం చేశారని తెలిపారు. కార్మికుల అభిప్రాయాన్ని



గౌరవించి తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఇప్పటికైనా కార్మిక సంఘాలు తప్పుడు ప్రచారాలు మాని కార్మికుల అభిప్రాయాన్ని గౌరవించి సొంతిల్లు అమలు పోరాటంలో కలిసి రావాలని కోరారు. అవసరమైతే అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని సమ్మె చేసేందుకైనా సిద్ధమని, సింగరేణి యాజమాన్యం కార్మికుల అభిప్రాయాన్ని గౌరవించాలని, కొత్త క్వార్టర్ల నిర్మాణం ఆపి కార్మికుల సొంతిల్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నామని భిక్షపతి, ఆర్జీ 1 అధ్యక్ష కార్యదర్శులు ఆరెపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఆసరి మహేష్, సిహెచ్.వేణుగోపాల్ రెడ్డి, ఎస్.కె.గౌస్, అనబోయిన శంకరన్న, వంగల శివరాం రెడ్డి, తాళ్లపల్లి శ్రీనివాస్, జలగం సత్యనారాయణ రావు, జనార్ధన్, కొమ్ము వేణు, సందీప్, ముల్కాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

---

# కేసులను రాజీ చేసుకోవడం.. ఇరుపక్షాల విజయమే

హుజూర్ నగర్ క్రైమ్ ,సెప్టెంబర్ 13 ,ప్రభాతవార్త:

ఒక స్థిరాస్తి వివాదంలో కేసు దాఖలు చేసిన వ్యక్తి చనిపోయి ,అతని వారసులు రికార్డులలో కొచ్చి ,వారు చనిపోయి వారి వారసులు రికార్డులలోకి వచ్చినా కేసులు పరిష్కారానికి నోచుకోకపోవడం బాధాకరమని సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ చౌహాన్ విచారణ వ్యక్తం చేశారు. శనివారం కోర్టు ప్రాంగణంలో జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో కక్షిదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. చిన్న కారణంతో ఏర్పడిన వివాదం భార్యాభర్తల విడాకులకు దారి తీయడం ,వారి కుటుంబం విచ్ఛిన్నం కావడం, తన ఉద్యోగ నిర్వహణలో స్వయంగా చూశాను అన్నారు. ఇంత చిన్న విషయాన్ని రాద్ధాంతం చేసి కుటుంబ విలువలను కాల రాసి పిల్లల భవిష్యత్తును నాశనం చేసి బేసిజాలకు పోవడం అత్యంత దారుణం అన్నారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ కేసులను రాజీ చేసుకోవడం ద్వారా ఇరువక్షాలు విజయం సాధించినట్లు అవుతుందన్నారు. అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనా మాట్లాడుతూ రాజీ అయిన కేసులలో కోర్టుకు చెల్లించిన ఫీజును తిరిగి కక్షిదారులకు చెల్లించడం జరుగుతుందన్నారు. అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనా మాట్లాడుతూ రాజీ అయిన కేసులలో కోర్టుకు చెల్లించిన ఫీజును తిరిగి కక్షిదారులకు చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ లోక్ అదాలత్ లో 396 క్రిమినల్ కేసులు,35 సివిల్ కేసులు రాజీ అయ్యాయి.

---

### ఆస్తినైనా బాగుండు పంచుకు పోయేరు...

తండ్రినైనకర్మానికి పెంచలేకపోతున్నారు...
అనుభవాలసారం ఒంటరైంది. తోడుగా ఉండే మనిషి కోసమో...
తోడులేని మనసు కోసమో...
పెంచిన హృదయం చిన్నబోయింది...
కాపాడుకునే పేగు కోసమో...
కడుపుకు పెట్టే కూడు కోసమో...
పోషించిన అనుభవం...
అలసిపోయింది...
అక్కున చేర్చుకునే అడుగుల కోసమో...
హక్కుగా భావించే అయిన వారికోసమో...
సంపాదించిన కృషి...
కృంగిపోతుంది...
లొంగిపోయే ధైర్యం కోసమో...
లొంగలేని ధైర్యం కోసమో...
సాధించిన ఆస్తి నిదురిస్తుంది...
తీరికలేని కొడుకు కోసమో...
తీసుకుపోలేని బిడ్డ కోసమో...
వృద్ధాప్యం ఎదురుచూస్తున్నది...
తోడులేని సంతోషం కోసమో...
తోడ్పాటుగా ఉండని సంతానం కోసమో...
ఆస్తినైన బాగుండు పంచుకుపోయేరు...
తండ్రినైన కర్మానికి పెంచలేకపోతున్నారు...
అంతస్తునైనా బాగుండు నా నీడన బ్రతికేవారు...
బ్రతుకునిచ్చిన కర్మానికి బాధ్యతగా వదిలేశారు...
అందరూ ఉన్నా అనాథైన ప్రాణానికి...
చివరి మజిలీ వరంగా మారడం లేదేమో...
ఏకాకిగా మిగిలిన వృద్ధాప్యానికి కాకి కబురు దిక్కుగా మారడం లేదేమో...
బ్రతికినప్పుడు చూడని కన్నులు...
మరణించాక ఏడుస్తాయేమో...
చూసుకో లేని పేగుబంధం చూపరులకై తల్లడిల్లుతాయేమో...
వృద్ధాప్యాన్ని గౌరవిద్దాం...
వారి అవసరాలను తీరుద్దాం

కల్వల రాజశేఖర్ రెడ్డి
రచయిత, గాయకుడు
గాగిరెడ్డిపల్లి

